

TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపుణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 68 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 20 అక్టోబర్ 2026 | వెల : 4/-

















TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 68 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 19 అక్టోబర్ 2026 | వెల : 4/-




# ఫ్యూచర్ సిటీకి భద్రతా భరోసా

- ఇబ్రహీంపట్నంలో నూతన కార్యాలయానికి శ్రీకారం..
- డీజీపీ సీవీ ఆనంద్, సీపీ తరుణ్ జోషి హాజరు
- 4,337 చదరపు కిలోమీటర్లకు పైగా విస్తరించిన కమిషనరేట్ పరిధి..
- మూడు లా అండ్ ఆర్డర్ జోన్లు, 22 పోలీస్ స్టేషన్లు
- ఇబ్రహీంపట్నంలో కమిషనరేట్‌ను ప్రారంభించిన సీఎం
- మూడు జోన్లు.. 22 పోలీస్ స్టేషన్లతో భద్రతా వ్యవస్థ



హైదరాబాద్

తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీకి భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కీలక ముందడుగు పడింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. రాష్ట్రంలో భవిష్యత్తులో విస్తరించనున్న పట్టణ, పారిశ్రామిక ప్రాంతాలకు అనుగుణంగా పోలీసు వ్యవస్థను తీర్చిదిద్దడంలో భాగంగా ఈ కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది. కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి, ఇతర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నూతన కమిషనరేట్ ప్రారంభంతో ఫ్యూచర్ సిటీ పరిసర - మిగతా3లో



## భూ వివాదాల శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

- తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణంతోపాటు సేవల్లో పారదర్శకతకు పెద్దపీట
- దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు రీ - సర్వేతో పరిష్కారం
- సాగుదారులను గుర్తించి చట్టబద్ధమైన భూ హక్కుల కల్పన చేస్తున్నాం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్

రాష్ట్రంలో భూ వివాదాల శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో భూ భారతి, రెవెన్యూ శాఖ అధికారులతో - మిగతా3లో

## భారత్ ఫ్రాన్స్ కాదు బంగ్లాదేశ్ అంతకన్నా కాదు

- మా డిమాండ్ స్వేచ్ఛాయుత ఎన్నికలే: శశి థరూర్
- పాలన మార్పు కుట్ర ఆరోపణలను కాంగ్రెస్ ఖండించింది
- నిరసనలు, అల్లర్ల మధ్య తేడాను గుర్తించాలన్న కాంగ్రెస్ నేతలు

# కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు ఆరోపణలు




- మహేశ్ గౌడ్, పొంగులేటి, వంశీకృష్ణకు బీఆర్ఎస్ నోటీసులు
- నోటీసులు జారీ చేసిన సోమ భరత్ కుమార్
- సోషల్ మీడియా పోస్టులు తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్
- తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని సూచన
- స్పందించకపోతే పరువు నష్టం సహా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

హైదరాబాద్

కొండపోచమ్మ సాగర్ నీటిని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు మళ్లించారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ముగ్గురు కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ లీగల్ నోటీసులు జారీ చేసింది. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఈ నోటీసులు పంపించింది. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, లీగల్ సెల్ ఇన్‌ఛార్జ్ సోమ భరత్ కుమార్ వీటిని జారీ చేశారు. కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ లీగల్ సెల్ పేర్కొంది. - మిగతా3లో



## ఈ వారం దక్షిణాదిలో భారీ వర్షాలు

- దేశంలో అన్ని ప్రాంతాల వాతావరణ పరిస్థితులను ఐఎండీ అంచనా
- ఉత్తర, మధ్య భారతదేశంలో ఈ వారం వాతావరణం పొడిగా ఉంటుంది
- దక్షిణాది రాష్ట్రాల్లో వర్షం పడుతుందని తెలిపింది.
- పశ్చిమ భారతదేశంలో పగటిపూట అధిక ఉష్ణోగ్రతలు, తీర ప్రాంతాల్లో తేమ వాతావరణం




# పొదుపు బాటలో ప్రభుత్వం!

**తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్..**

- ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్
- ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీల వాడకంపై ఆంక్షలు విధింపు
- పరిశ్రమలకు విద్యుత్ కోతలు ఉండవని స్పష్టం చేసిన సర్కార్
- తాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, కార్యాచరణ
- హైదరాబాద్‌లో అక్రమ నీటి మోటార్లపై ప్రత్యేక డ్రైవ్



హైదరాబాద్

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో విద్యుత్, నీటి వినియోగం గణనీయంగా పెరిగింది. మరోవైపు ఉత్పత్తి, లభ్యత ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పొదుపు చర్యలతో పాటు ప్రత్యామ్నాయ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వాడకాన్ని తగ్గించాలని ఆదేశాలు జారీ చేసింది. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఈ మేరకు ఉన్నతాధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. పగటి వేళల్లో - మిగతా3లో



## ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు.. శాంతికి తాము సిద్ధమే

- శాంతి ప్రయత్నాలకు క్షిపణులే రష్యా సమాధానమన్న జెలెన్‌స్కీ
- రష్యా దాడికి తాము ఎదురుదాడి చేయాల్సి వస్తోందని వెల్లడి
- మిత్ర దేశాల నుంచి క్షిపణి హెచ్చరికలు అందలేదన్న ఉక్రెయిన్

## ఫ్లైదుబాయ్ ఘటన: ప్లంబర్ కథనంపై స్పందించిన భారత పైలట్ స్మిత్ మచ్చర్



- ఫ్లైదుబాయ్ విమాన ఘటనపై స్పందించిన భారత పైలట్ స్మిత్ మచ్చర్
- విమానాన్ని ప్లంబర్ కాపాడాడన్న ప్రచారాన్ని కెప్టెన్ వివరణ
- ఆ సమయంలో విమానాన్ని కాపాడటంపైనే నా దృష్టి ఉంది
- దాడి తర్వాత ఏం జరిగిందో పూర్తిగా గుర్తులేదని వెల్లడి

# ఈ వారం దక్షిణాదిలో భారీ వర్షాలు

బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాను ఆవర్తనం, అరేబియా మహా సముద్రంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడన ప్రభావం కారణంగా దక్షిణాది రాష్ట్రాల్లో ఈ వారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. అక్టోబర్ 24 వరకు కేరళ, మహే, లక్షద్వీప్, దక్షిణ కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ ప్రాంతాలలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. కోస్తాంధ్ర, రాయలసీమ, తెలంగాణలో కూడా అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడతాయని తెలిపింది. అలాగే ఆ సమయంలో గంటకు 30-50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వెల్లడించింది. కోస్తాంధ్ర, యానాం, రాయలసీమ ప్రాంతాలలో బలమైన ఉపరితల గాలులు వీస్తాయని చెప్పింది. దేశవ్యాప్తంగా ఉన్న వాతావరణ పరిస్థితులను ఐఎండీ సోమవారం అంచనా వేసింది.



**దిల్లీ పరిసర రాష్ట్రాల్లో వాతావరణ పరిస్థితులు**

వాయువ్య, మధ్య, తూర్పు, ఈశాన్య, ఉత్తర భారతదేశంలో ఈ వారం మొత్తం పొడి, స్థిరమైన వాతావరణం ఉంటుందని ఐఎండీ అంచనా వేసింది. ఇది బహిరంగ పండగ కార్యక్రమాలకు అనువైన పరిస్థితులను అందిస్తుందని అభిప్రాయపడింది. హరియాణా, చండీగఢ్, దిల్లీలో పొడి వాతావరణ పరిస్థితులు ఉంటాయని స్పష్టం చేసింది. తద్వారా బహిరంగ వేడుకలు, ఫుడ్ స్టాల్స్‌కు వర్షం అంతరాయం కలిగించే అవకాశం లేదని వెల్లడించింది. ఆయా ప్రాంతాల్లో ఎండ కారణంగా పగటిపూట ఉష్ణోగ్రతలు 31డిగ్రీల నుంచి 34డిగ్రీల మధ్య ఉంటాయని పేర్కొంది. అయితే సాయంత్రం సమయానికి వాతావరణం చల్లబడుతుందని వివరించింది. రాత్రిపూట కనిష్ట ఉష్ణోగ్రతలు ఆహ్లాదకరమైన 18డిగ్రీల-20డిగ్రీల పరిధికి పడిపోతాయని చెప్పింది. దిల్లీలో వాయు నాణ్యత సూచీ 135గా ఉందని, ఛావ్లా (210), చాందినీ చౌక్ (209), ఆర్కే పురం (207) వంటి రద్దీగా ఉండే ప్రాంతాలు పేలవమైన (ఆరెంజ్) కేటగిరిలోకి పడిపోయాయని వెల్లడించింది.

**ఐఎండీ అంచనా ప్రకారం**

ఉత్తరాదిన ఉన్న పొడి వాతావరణ పరిస్థితులకు భిన్నంగా దక్షిణాదిలో వర్షాలు దంచికొట్టనున్నాయి. అక్టోబర్ 24 వరకు తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, కేరళ, దక్షిణ కర్ణాటక ప్రాంతాలలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాంధ్ర, రాయలసీమ, తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30-50 కిలోమీటర్ల వేగంతో వీచే ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయి.

**వాయువ్య, మధ్య భారతదేశం**

పంజాబ్, హరియాణా, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్‌తో సహా వాయువ్య, మధ్య భారతదేశంలోని విశాలమైన మైదాన ప్రాంతాలలో వాతావరణం పొడిగా ఉంటుంది. గత 24 గంటల్లో పశ్చిమ మధ్యప్రదేశ్‌లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసినప్పటికీ (గుణలో 12 సెం.మీ. వర్షపాతం నమోదైంది), ఈ వారం మిగిలిన రోజుల్లో పొడి వాతావరణం ఉంటుంది.

**తూర్పు, ఈశాన్య భారతదేశం**

రాబోయే రోజుల్లో తూర్పు, ఈశాన్య భారత దేశంలోనూ పొడి వాతావరణ పరిస్థితులు ఉంటాయి. బంగాల్, ఒడిశా, బిహార్, అసోంలలో పండుగ వేడుకలకు వాతావరణం అనుకూలంగా ఉంటుంది. అసోం, మేఘాలయ, బంగాల్, సిక్కిం, రాజస్థాన్‌లలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే గణనీయంగా ఎక్కువగా ఉన్నాయి. దీంతో ఉదయం పూట వేడి వాతావరణ పరిస్థితులు ఉంటాయని ఐఎండీ అంచనా వేసింది.

**పశ్చిమంలోనూ పొడి వాతావరణమే**

పశ్చిమ భారతదేశంలో పగటిపూట అధిక ఉష్ణోగ్రతలు, తీర ప్రాంతాల్లో తేమ వాతావరణం ఉంటుంది. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో దేశంలోనే అత్యధిక గరిష్ట ఉష్ణోగ్రత 39.9డిగ్రీలుగా నమోదైంది. సౌరాష్ట్ర, కచ్, గుజరాత్ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉన్నాయి. మరోవైపు, కొంకణ్, గోవా తీర ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి (రత్నగిరిలో 1 సెం.మీ వర్షపాతం నమోదైంది). అయితే, రాబోయే రోజుల్లో పశ్చిమ భారతదేశమంతటా పొడి వాతావరణమే కొనసాగే అవకాశం ఉంది. దక్షిణాదిలో మినహా దేశంలోని అన్ని ప్రాంతాల్లో పొడి వాతావరణ ఉండనుందని ఐఎండీ పేర్కొంది.

## ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు.. శాంతికి తాము సిద్ధమే



యుద్ధాన్ని ముగించేందుకు తాము దౌత్యపరమైన అన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, రష్యా మాత్రం దాడులతోనే సమాధానమిస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ ఆవేదన వ్యక్తం చేశారు. కాల్పుల విరమణ కోసం వచ్చిన ప్రతి ప్రతిపాదనకు తాము సానుకూలంగా స్పందించామని, కానీ రష్యా హింసామార్గం వీడటం లేదని ఆయన ఆరోపించారు. రష్యా సైన్యం బాలిస్టిక్ క్షిపణులు, వివిధ రకాల డ్రోన్లతో కీవ్‌తో పాటు పలు నగరాలపై విరుచుకుపడిందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో అనివార్యంగా తాము ఎదురుదాడికి దిగాల్సి వస్తోందని చెప్పారు. విన్నిట్సియా, కీవ్, మైకోలైవ్, ఖార్కివ్, ఒడెస్సా సహా 11 ప్రాంతాల్లోని ఇంధన మౌలిక సదుపాయాల కేంద్రాలే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని, వీటిలో పదికి పైగా కేంద్రాలు ధ్వంసమయ్యాయని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. "మేం ఈ యుద్ధాన్ని ఎన్నడూ కోరుకోలేదు. గౌరవప్రదంగా యుద్ధాన్ని ముగించేందుకు మా మిత్ర దేశాలు చేసిన ప్రతి ప్రయత్నాన్ని స్వాగతించాం. కానీ రష్యా మాత్రం పదేపదే బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్ దాడులు, హత్యలతోనే ప్రతిస్పందిస్తోంది" అని ఆయన వ్యాఖ్యానించారు. యుద్ధాన్ని ఆపేందుకు లేదా ఉద్రిక్తతలను తగ్గించేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఏమాత్రం ఆసక్తి లేదని ఆయన విమర్శించారు. గత కొంతకాలంగా అమెరికా తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు పరోక్షంగా ప్రయోజనం చేకూరుస్తున్నాయని జెలెన్‌స్కీ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మాస్కోపై ఉన్న ఆంక్షలను వాషింగ్టన్ సడలించడం, రష్యా నుంచి డీజిల్ దిగుమతి చేసుకునేందుకు ఒప్పందం చేసుకోవడం వంటి చర్యలను ఆయన తప్పుబట్టారు. రష్యా దాడులకు సంబంధించిన నిఘా సమాచారాన్ని గతంలో పంచుకున్న భాగస్వామ్య దేశాలు, ఇప్పుడు ఆ విషయంలో మౌనం వహిస్తున్నాయని వాపోయారు. అమెరికా తయారీ 'పేట్రియాట్' గగనతల రక్షణ వ్యవస్థల కొరత కూడా తమ దేశాన్ని రక్షణ పరంగా మరింత బలహీన పరిచిందని ఆయన పేర్కొన్నారు.

## భారత్ ఫ్రాన్స్ కాదు.. బంగ్లాదేశ్ అంతకన్నా కాదు



భారత్‌లో పాలన మార్పు కోసం కుట్ర జరుగుతోందన్న ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. బంగ్లాదేశ్, ఫ్రాన్స్‌లో చోటుచేసుకున్న పరిణామాలతో భారత్‌లోని నిరసనలను పోల్చడం సరికాదని స్పష్టం చేసింది. దేశంలో ప్రతిపక్షాలు శాంతియుత నిరసనలనే విశ్వసిస్తాయని, ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ వెల్లడించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగించడంపై తమకు అభ్యంతరాలు ఉన్నాయని తెలిపారు. మరోవైపు, భారత్‌లోనూ ఫ్రాన్స్, బంగ్లాదేశ్ తరహా పరిణామాలకు కుట్ర జరిగిందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించడంపై ఈ విధంగా స్పందించారు. భారత్‌లో జరుగుతున్న నిరసనలను ఫ్రాన్స్, బంగ్లాదేశ్‌లోని పరిణామాలతో పోల్చడాన్ని శశి థరూర్ తప్పుబట్టారు. భారత్ ఆ రెండు దేశాల్లాంటిది కాదని స్పష్టం చేశారు. ఫ్రాన్స్‌లో జరిగిన హింసాత్మక ఘటనలను తాము ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించబోమని తెలిపారు. బస్సులు, పోలీస్ స్టేషన్లకు నిప్పు పెట్టడం వంటి చర్యలకు కాంగ్రెస్ మద్దతు ఇవ్వదని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు శాంతియుత నిరసనలకే ప్రాధాన్యం ఇస్తాయని చెప్పారు. తాను కూడా అటువంటి నిరసనల్లోనే పాల్గొన్నానని, ప్రజాస్వామ్యబద్ధంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడమే ప్రతిపక్షాల ఉద్దేశమని వివరించారు. హింసకు పాల్పడటం, ప్రజా ఆస్తులను ధ్వంసం చేయడం తమ విధానం కాదని స్పష్టం చేశారు.

**'ఎన్నికల్లో పారదర్శకతే లక్ష్యం'**

భారత్‌లో ప్రభుత్వాన్ని కూలదోసేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయన్న ఆరోపణలను థరూర్ తోసిపుచ్చారు. 'రెజీమ్ ఛేంజ్' అనే పదాన్ని వక్రీకరించి రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదని వ్యాఖ్యానించారు. తమ పోరాటం ప్రభుత్వాన్ని అక్రమంగా తొలగించడం కోసం కాదని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చూడటమే లక్ష్యమని వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగించడం ఆందోళన కలిగిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల సవరణలో అక్రమాలు, అవకతవకలు జరిగాయని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయని తెలిపారు. ఈ ప్రక్రియను సమీక్షించి, అన్యాయంగా తొలగించిన పేర్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ఓటర్ల జాబితాల తయారీలో పారదర్శకత తప్పనిసరి అని కాంగ్రెస్ అభిప్రాయపడుతోంది. ఈ అంశాన్ని రాజ్యాంగపరమైన సమస్యగా చూడాలని థరూర్ పేర్కొన్నారు. దీనిని ప్రభుత్వాన్ని కూలదోసే ప్రయత్నంగా చిత్రీకరించడం సరికాదని స్పష్టం చేశారు.

**భారత్-యూరప్ పోలిక సరికాదు: పవన్ ఖేడా**

కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు పవన్ ఖేడా కూడా భారత్‌లోని నిరసనలను యూరప్‌లో జరిగిన ఆందోళనలతో పోల్చడాన్ని తప్పుబట్టారు. భారత్, యూరప్‌లలోని పరిస్థితులను ఒకే గాటన కట్టలేమని వ్యాఖ్యానించారు. యూరప్‌లోని నిరసనలను ముస్లింలకు సంబంధించిన సమస్యగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ముస్లింలను హింసాత్మకులుగా, తీవ్రవాదులుగా, అనాగరికులుగా చూపించే కథనాలను ప్రోత్సహించడం ప్రమాదకరమని ఖేరా పేర్కొన్నారు. ఇలాంటి ప్రచారం ద్వారా భారత్‌లోనూ ముస్లింలను లక్ష్యంగా చేసుకునే వాతావరణాన్ని సృష్టిస్తున్నారని విమర్శించారు. భారత్‌లో గతంలో జరిగిన కొన్ని నిరసనల సందర్భంగా మతపరమైన ఉద్రిక్తతలు సృష్టించేందుకు ప్రయత్నాలు జరిగాయని ఆయన ఆరోపించారు. సంఘ్ పరివార్‌కు చెందిన కొందరు వ్యక్తులు ముస్లింల వేషధారణలో కనిపిస్తూ అల్లర్లు రెచ్చగొట్టేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఘటనలు, ఫ్రాన్స్‌లో అల్లర్లు, విధ్వంసం, దోపిడీ చోటుచేసుకున్న తరహాలోనే భారత్‌లోనూ కుట్రకు ప్రయత్నాలు జరిగాయని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. భారత్‌లో యువతను రెచ్చగొట్టి వీధుల్లో హింసను ప్రేరేపించేందుకు దేశ వ్యతిరేక శక్తులు, కొందరు రాజకీయ నాయకులు కలిసి ప్రయత్నించారని ఆయన పేర్కొన్నారు. అయితే, భారత్‌లో ప్రభుత్వ మార్పు ఎన్నికల ద్వారానే సాధ్యమని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియకు విరుద్ధంగా ఇతర మార్గాల్లో అధికార మార్పిడికి ప్రయత్నించడం సాధ్యం కాదని వ్యాఖ్యానించారు. జార్జ్ సోరోస్ పేరును ప్రస్తావిస్తూ కూడా ఆయన విమర్శలు చేశారు.

# 1 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు అత్యాచార బాధితురాలికి హైకోర్టు అనుమతి

16 ఏళ్ల లైంగిక దాడి బాధితురాలైన మైనర్ బాలికకు 31 వారాల గర్భాన్ని వైద్యపరంగా తొలగించుకునేందుకు దిల్లీ హైకోర్టు అనుమతి మంజూరు చేసింది. సాధారణంగా మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ ప్రకారం- సాధారణ కేసుల్లో 20 వారాలు, రేప్ బాధితులు వంటి ప్రత్యేక వర్గాలకు 24 వారాల వరకు మాత్రమే గర్భస్రావానికి చట్టపరమైన అనుమతి ఉంటుంది. అయితే మైనర్ బాధితురాలి శారీరక, మానసిక పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకొని కోర్టు ఈ మినహాయింపు ఇచ్చింది. దీంతో ఆ బాలికకు ఉపశమనం లభించింది. బాలిక కౌమార దశలో ఉన్న సమయంలో ప్రసవం, శిశువు పెంపకం వంటి బాధ్యతలు మోయాలని ఆశించడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది. జస్టిస్ మినీ పుష్కర్ణ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారించింది. ప్రెగ్నెన్సీ కొనసాగితే తనకు తీవ్రమైన మానసిక వేదన కలుగుతుందని బాధితురాలు, ఆమె తల్లి పేర్కొంటూ అబార్షన్‌కు అనుమతి ఇవ్వాలని కోర్టును ఆదేశించారు. మైనర్ బాలిక అత్యాచారానికి గురైన సందర్భంలో ప్రెగ్నెన్సీని కొనసాగించాలా? వద్దా? అనే అంశాన్ని కేవలం లైంగిక దాడికి గురైన మహిళ హక్కుగా మాత్రమే చూడలేమని హైకోర్టు పేర్కొంది. గర్భాన్ని తొలగించడానికి అనుమతి నిరాకరిస్తే బాధితురాలి గౌరవప్రదమైన జీవనంపై ప్రభావం పడుతుందని, అందువల్లే ఇది మానవ హక్కులకు సంబంధించిన అంశం కూడా అని స్పష్టం చేసింది. ఇంకా బాలికే స్వయంగా కౌమార దశలో ఉన్నప్పుడు ఆమెపై ప్రసవం, పిల్లల పెంపకం బాధ్యతల్ని మోపడం సముచితం కాదని జస్టిస్ మినీ పుష్కర్ణ వ్యాఖ్యానించారు. అందుకే బాధితురాలి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని గర్భాన్ని తొలగించుకునేందుకు అనుమతించారు.




**24 వారాల వరకే అబార్షన్‌కు ఛాన్స్!**

ఇక్కడ ప్రెగ్నెన్సీ 31 వారాలకు చేరుకున్న నేపథ్యంలో కోర్టు ఈ కేసులో వైద్యపరమైన అంశాల్ని కూడా పరిశీలించింది. మెడికల్ బోర్డ్ రిపోర్ట్ ప్రకారం అబార్షన్ చేసేందుకు ఆ బాలిక శరీరం వైద్యపరంగా ఫిట్‌గానే ఉందని తెలిసింది. ఈ నివేదికను పరిగణనలోకి తీసుకున్న కోర్టు, బాధితురాలి విజ్ఞప్తిని ఆమోదించింది. సాధారణ పరిస్థితుల్లో గర్భధారణ 20 వారాల వరకు, అత్యాచార బాధితులతో సహా కొన్ని నిర్దిష్ట కేసులకు సంబంధించి 24 వారాల వరకు గర్భ స్రావానికి మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (మ్టీపీ) చట్టం అనుమతిస్తుంది. అయితే ఈ కేసులో ప్రెగ్నెన్సీ 31 వారాలకు చేరుకోవడంతో మెడికల్ బోర్డు అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని ప్రత్యేకంగా అనుమతి ఇచ్చింది. 'బాధితురాలు స్వయంగా కౌమార దశలో ఉన్నప్పుడు, ఆమెపై ప్రసవ భారాన్ని లేదా పెంపకం భారాన్ని మోపడం ఏమాత్రం సమర్థనీయం కాదు. రేప్ బాధితురాలైన మైనర్ గర్భాన్ని తొలగించడం కేవలం చట్టపరమైన హక్కు మాత్రమే కాదు, రాజ్యాంగం అందించిన గౌరవప్రదమైన జీవనానికి సంబం ధించిన మానవ హక్కు.' అని జస్టిస్ మినీ పుష్కర్ణ తెలిపారు.

**వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలి- పిండాన్ని భద్రపరచాలి!**

బాధితురాలి ఇప్పటికే దిల్లీలోని లేడీ హార్డింగ్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో చేరినట్లు కోర్టుకు తెలియజేశారు. గర్భధారణను ముగించే ప్రక్రియలో భాగంగా, ఆమె పిండ కణజాలాన్ని భద్రపరచాలని హైకోర్టు ఆదేశించింది. అత్యాచారానికి సంబంధించిన క్రిమినల్ కేసులో అవసరమైన డీఎన్ఏ పరీక్షల కోసం ఈ నమూనాలు ఉపయోగపడతాయని తెలిపింది. ఇక్కడ వైద్య ప్రక్రియకు అయ్యే ఖర్చులు అన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని కోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ అబార్షన్ సమయంలో శిశువు సజీవంగా పుట్టే పరిస్థితి ఏర్పడితే గనుక, ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ శిశువుకు సాధ్యమైనంత వైద్య సహాయం అందేలా చూడాలని కోర్టు ఆదేశించింది. అలాంటి పరిస్థితుల్లో బాలిక, ఆమె కుటుంబం అభిప్రాయం మేరకు- చట్టాలకు అనుగుణంగా శిశువును దత్తతకు ఇచ్చే అవకాశం కల్పించాలని పేర్కొంది. ఇక్కడ బాధితురాలి గుర్తింపును పూర్తిగా రహస్యంగా ఉంచాలని స్పష్టం చేసింది. అత్యాచారం కారణంగా గర్భం దాల్చిన బాలిక తరపున దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రెగ్నెన్సీ కొనసాగించడం వల్ల బాలిక తీవ్ర మానసిక క్షోభకు గురయ్యే ప్రమాదం ఉందని ఆమె, ఆమె తల్లి కోర్టుకు వివరించారు. బాలిక వయస్సు, మెడికల్ బోర్డు రిపోర్ట్, ఆమె మానసిక పరిస్థితి, గౌరవప్రదమైన జీవనం వంటి అంశాల్ని పరిగణనలోకి తీసుకొని గర్భస్రావానికి అనుమతి ఇచ్చింది.

## షైదుబాయ్ ఘటన: ప్లంబర్ కథనంపై స్పందించిన భారత పైలట్ స్మిత్ మచ్చర్

తీవ్ర ప్రమాదం నుంచి షైదుబాయ్ విమానాన్ని ఓ ప్లంబర్ తన సమయస్ఫూర్తితో కాపాడారంటూ వస్తున్న వార్తలను ఆ విమాన పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ స్పందించారు. ఆ ప్లంబర్ గురించి తనకు కనీస సమాచారం కూడా లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం యూఏఈలో చికిత్స పొందుతూ కోలుకుంటున్న పైలట్ స్మిత్, అంతర్జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల షైదుబాయ్ విమానంలో ఎమర్జెన్సీ తలెత్తిన సమయంలో, ప్రయాణికుడిగా ఉన్న యానివ్ హయూన్ అనే ప్లంబర్ తన సాహసంతో ప్రమాదాన్ని నివారించినట్లు వార్తలు వచ్చాయి. 'ఎయిర్ క్రాష్ ఇన్వెస్టిగేషన్' అనే టీవీ షోలో చూసిన అంశాలను ఆధారంగా చేసుకుని, కంట్రోల్ స్టిక్స్‌ను వెనక్కి లాగి విమానాన్ని స్థిరపరిచానని హయూన్ గతంలో పేర్కొన్నారు. అనంతరం విధుల్లో లేని మరో పైలట్ సహాయంతో విమానాన్ని సౌదీ అరేబియాలోని తబుక్‌లో సురక్షితంగా ల్యాండ్ చేసినట్లు ఆయన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు వివరించడంతో ఈ అంశం చర్చనీయాంశమైంది. ఈ కథనాలపై కెప్టెన్ స్మిత్ మచ్చర్ స్పందిస్తూ, "నిజం చెప్పాలంటే ఆ ప్లంబర్ ఉదంతం గురించి నాకేమీ తెలియదు. విమానంపై ఆకస్మిక దాడి జరిగినప్పుడు, అది కూలిపోకుండా కాపాడేందుకే నేను సర్వశక్తులు ఒడ్డాను. నన్ను నేను రక్షించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నించాను" అని వెల్లడించారు. విమానం కెప్టెన్ నియంత్రణలోనే ఉందంటూ ఓ సీనియర్ అధికారి చెప్పిన మాటలు మాత్రమే తనకు గుర్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఒక ప్లంబర్ విమానాన్ని ల్యాండ్ చేయగలడా అనే ఊహాగానాలపై తాను స్పందించబోనని ఆయన స్పష్టం చేశారు. దాడి జరిగిన తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు తనకు పూర్తిగా గుర్తులేవని కెప్టెన్ స్మిత్ వివరించారు. తీవ్రమైన దాడి జరుగుతున్నప్పటికీ, ఎంతో శ్రమించి తన సీట్ బెల్ట్ విప్పుకుని కాక్‌పిట్ తలుపులు తెరిచినట్లు ఆయన గుర్తు చేసుకున్నారు.

## దేశంలోనే అతిపెద్ద గ్యాంగ్‌స్టర్‌ను తమ అల్లుడిగా చేసుకున్నారు

బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ కారుపై జరిగిన కాల్పుల ఘటనపై ఆమ్‌ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్, దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. దేశంలో నేరాలు, భద్రత విషయంలో కేంద్రం వ్యవహరిస్తున్న తీరును ప్రశ్నించారు. నేర కార్యకలాపాలు నిర్వహించడానికి కేంద్రం ఒక గ్యాంగ్‌స్టర్‌కు సౌకర్యాలు కల్పించిందని ఆరోపించారు. బీజేపీ (ఎన్‌డీఏ) సొంతంగా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ శాంతిభద్రతలను కాపాడుకోలేకపోతోందని మండిపడ్డారు. దేశంలోనే అతిపెద్ద గ్యాంగ్‌స్టర్‌ను (లారెన్స్ బిష్ణోయ్) అల్లుడిలా చూసుకుంటూ, దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా నేరాలకు పాల్పడటానికి అతడికి అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని విమర్శించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. త్వరలో జరగబోయే పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల గురించి కూడా ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. అక్కడ కమలం పార్టీకి ఓటు వేయడమంటే పంజాబ్‌లోకి గ్యాంగ్‌స్టర్ (లారెన్స్ బిష్ణోయ్)ను ఆహ్వానించడమేనని హెచ్చరించారు. ఈ విషయం పంజాబ్ ప్రజలకి తెలుసన్నారు. మరికొద్ది రోజుల్లో బీజేపీకి చెందిన వ్యక్తులు శాంతి భద్రతలపై ఉపన్యాసాలు ఇవ్వడానికి పంజాబ్‌కు వస్తారని ఎద్దేవా చేశారు.

**కాల్పులకు పాల్పడినవారిని, వారి వెనుకున్నవారిని వదిలిపెట్టం: సీఎం ఫడణవీస్**

నటుడు టైగర్ ష్రాఫ్‌ను లక్ష్యంగా చేసుకుని జరిగిన కాల్పుల ఘటనకు బాధ్యులైన వారిని, వారిని వెనుక నుంచి నడిపిన వ్యక్తులను ముంబయి పోలీసులు పట్టుకుంటారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. ఇటువంటి చర్యలను ఏమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. నిందితుల గుర్తింపునకు సంబంధించి పోలీసులకు కీలక ఆధారాలు లభించాయని, త్వరలోనే వారిని అరెస్టు చేస్తారని చెప్పారు. నిందితులు మహారాష్ట్ర వెలుపల నుంచి బహుశా విదేశాల నుంచి కార్యకలాపాలు సాగిస్తున్నారని పేర్కొన్నారు. నిందితులను పట్టుకునేందుకు ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకోవడంతో పాటు కేంద్ర దర్యాప్తు సంస్థల సాయం కూడా తీసుకుంటామని అన్నారు.

# సంపాదకీయం

## బ్రెయిన్ డ్రెయిన్ రివర్స్

డొనాల్డ్ ట్రంప్ దెబ్బకు భారత్ టెక్నాలజీ నిపుణులను మళ్లీ స్వదేశం వైపు అడుగులు వేస్తున్నారు. తాజా గణాంకాల ప్రకారం.. 2026 మొదటి తొమ్మిది నెలల్లోనే సుమారు 12,700 మంది వైట్-కాలర్ టెక్ నిపుణులు అమెరికా నుంచి భారతదేశానికి తిరిగొచ్చారు. గత కొన్ని ఏళ్లుగా పెరుగుతున్న ఈ ధోరణి పెరుగుతోంది. 2023లో 7,200, 2024లో 9,800, 2025లో 15,100 తిరిగి రాగా ఈ ఏడాది ఆల్-టైమ్ రికార్డు నమోదు చేసే దిశగా పయనిస్తోంది. స్వదేశానికి తిరిగొస్తున్న వారిలో అధికులు హైదరాబాద్, బెంగళూరు, పూణే, గుర్గావ్ వంటి ప్రధాన టెక్ నగరాల్లో ఉపాధి అవకాశాల కోసం ప్రయత్నిస్తున్నారు.ఈ భారీ రివర్స్ బ్రెయిన్ డ్రెయిన్‌కు కారణం హెచ్-1బి వీసా నిబంధనల్లో పెరిగిన అనిశ్చితి, గ్రీన్ కార్డ్ కోసం దశాబ్దాల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితులు , అమెరికా ప్రధాన కంపెనీల్లో సాగుతున్న నిరంతర లేఆఫ్‌లు కారణమని చెబుతున్నారు. వర్క్ వీసాలు పునరుద్ధరణ కాకపోవడం , ఉద్యోగం పోయిన 60 రోజుల్లోగా కొత్త ఉద్యోగం లభించకపోవడంతో ఎంతోమంది అనివార్యంగా స్వదేశానికి తిరిగొస్తున్నారు. దీనికి తోడు, అమెరికాలో పెరిగిన జీవన వ్యయం, పిల్లల భవిష్యత్తు, కుటుంబ అవసరాలు కూడా ఈ నిర్ణయానికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. భారత్‌లోని గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు , బహుళజాతి ఐటీ కంపెనీలు అమెరికా అనుభవం ఉన్న నిపుణులను ఆహ్వానిస్తున్నప్పటికీ, ఇక్కడి మార్కెట్ వారికి కొత్త సవాళ్లను విసురుతోంది. స్వదేశానికి వచ్చిన టెక్నీషియన్లు అమెరికాలో పొందిన జీతాలతో పోలిస్తే దాదాపు 65% నుంచి 75% వరకు తక్కువ వేతనాన్ని అంగీకరించాల్సి వస్తోంది. అంతేకాకుండా, ఇప్పటికే దేశీయంగా అందుబాటులో ఉన్న అనుభవజ్ఞులైన స్థానిక టెక్ నిపుణులతో వీరు తీవ్ర పోటీని ఎదుర్కోవాల్సి వస్తోంది.ఏది ఏమైనప్పటికీ, ఈ రివర్స్ బ్రెయిన్ డ్రెయిన్ భారత ఐటీ , స్టార్టప్ రంగానికి సరికొత్త శక్తినందిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. గ్లోబల్ ప్రాజెక్టులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , క్లౌడ్ టెక్నాలజీల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న నిపుణులు స్వదేశానికి రావడం వల్ల భారతీయ కంపెనీలకు మేధో సంపత్తి, అంతర్జాతీయ అనుభవం లభిస్తాయి. భారత్‌ను గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చే దిశగా ఈ పరిణామం కీలకమైన మలుపుగా మారనుంప్రపంచ టెక్నాలజీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ రంగంలో ఆందోళన కలిగిస్తున్నాయి. కంపెనీ ఏఐ విభాగం చీఫ్ ముస్తఫా సులేమాన్ ప్రకారం రాబోయే 12 నుంచి 18 నెలల్లో అనేక వైట్ కాలర్ ఉద్యోగాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పూర్తిగా ఆటోమేట్ చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇప్పటివరకు అధిక నైపుణ్యం అవసరమయ్యే కార్యాలయ పనులు, భవిష్యత్తులో నేరుగా ఏఐ వ్యవస్థల ద్వారా నిర్వహించబడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా న్యాయపరమైన సేవలు, అకౌంటింగ్, మార్కెటింగ్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి వంటి రంగాలు భారీ మార్పులను ఎదుర్కొనే అవకాశముందని టెక్ నిపుణులు చెబుతున్నారు.సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో యంత్రాల సమస్య పరిష్కార సామర్థ్యం, కోడింగ్ వేగం, డేటా విశ్లేషణ కచ్చితత్వం మానవుల స్థాయిని దాటుతున్నాయని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం అనేక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు తమ కోడ్‌లో గణనీయమైన భాగాన్ని ఏఐ సహాయంతోనే రూపొందిస్తున్నారని నివేదికలు సూచిస్తున్నాయి. బిజినెస్ ఇన్‌సైడర్ కథనం ప్రకారం ఏఐ వినియోగం చిన్న పనులకే పరిమితం కాకుండా, సంక్లిష్టమైన కార్పొరేట్ ప్రక్రియలను కూడా నిర్వహించే దిశగా వేగంగా విస్తరిస్తోంది. భవిష్యత్తులో కంపెనీల్లో ఏఐ ఏజెంట్లు అనే స్వతంత్ర వ్యవస్థలు ప్రవేశించి, మానవ జోక్యం లేకుండానే పనులను పర్యవేక్షించడం, విశ్లేషించడం, వ్యాపార నిర్ణయాలు తీసుకోవడం వంటి బాధ్యతలను నిర్వహించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ఇప్పటివరకు ఏఐ అనేది ఉద్యోగులను సాయపడే ఒక సాధనంగా మాత్రమే భావించబడింది. అయితే ఇప్పుడు అది నేరుగా మానవ ఉద్యోగాల స్థానాన్ని భర్తీ చేసే దిశగా అడుగులు వేస్తోందనే అభిప్రాయం బలపడుతోంది. ముఖ్యంగా కంప్యూటర్ ఆధారిత పనులు చేసే ఉద్యోగులపై దీని ప్రభావం ఎక్కువగా ఉండొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక ఏఐ రంగంలో ఆధిపత్యం కోసం మైక్రోసాఫ్ట్ భారీ వ్యూహాలతో ముందుకు సాగుతోంది. సంస్థ తన సొంత ఫౌండేషన్ ఏఐ మోడళ్ల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నట్లు సమాచారం. భవిష్యత్తులో ఒక ఏఐ వ్యవస్థను రూపొందించడం, ప్రస్తుతం బ్లాగ్ రాయడం లేదా పాడ్‌కాస్ట్ రూపొందించడం ఎంత సులభమో అంత సులభంగా మారవచ్చని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. టెక్నాలజీ విప్లవం వేగంగా జరుగుతున్న ఈ సమయంలో, ఉద్యోగ రంగం కూడా పెద్ద మార్పులకు సిద్ధమవుతోంది. కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం, ఏఐతో కలిసి పనిచేసే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం భవిష్యత్తులో ఉద్యోగ భద్రతకు కీలకమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు.దేశంలో వైట్ కాలర్ ఉద్యోగుల నియామకాలు పెరిగాయి. గత ఆగస్టు నెలలో బలమైన వృద్ధిని నమోదు చేసినట్లు ప్రముఖ జాబ్స్ పోర్టల్ నౌకరీ.కామ్ నివేదిక వెల్లడించింది. వార్షిక ప్రాతిపదికన అంటే గతేడాది ఆగస్టు నెలతో పోలిస్తే ఈ ఏడాది ఆగస్టులో 14 శాతం నియామకాలు పెరిగినట్లు రిపోర్ట్ తెలిపింది. గతేడాది ఆగస్టులో జాబ్ స్పీక్ సూచీ 2664గా ఉండగా అది ఈ ఆగస్టు నాటికి 3028కి పెరిగినట్లు వెల్లడించింది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో నియామకాలు జోరు అందుకున్నాయని తెలిపింది.తమ ప్లాట్ ఫామ్‌లో ఉద్యోగ సెర్చ్ ఆధారంగా నెలవారీ రిపోర్టును నౌకరీ డాట్ కామ్ రూపొందించింది. ఆటో రంగంలో రికార్డ్ స్థాయిలో 19 శాతం వరకు వైట్ కాలర్ ఉద్యోగ నియామకాలు జరిగినట్లు తెలిపింది. ఆ తర్వాత హెల్త్ కేర్ రంగంలో 16 శాతం, రిటైల్ రంగంలో 15 శాతం, ఇన్సూరెన్స్ రంగంలో 12 శాతం, ఐటీ రంగాల్లో 11 శాతం మేర నియామకాలు జరిగాయని తెలిపింది. సాఫ్ట్‌వేర్ రంగం పుంజుకోవడం, నాన్- ఐటీ రంగాలు విస్తరించడమే ఉద్యోగ నియామకాలు పెరిగేందుకు కారణమని నౌకరీ నివేదిక పేర్కొంది.

# యూత్ పెట్టే పరీక్షలో మోదీ పాసవుతారా?

హార్దిక్ పటేల్ ఎవరికైనా గుర్తున్నాడా? ఒక దశాబ్దం క్రితం వార్తా పత్రికల ఫ్రంట్ పేజీలలోను, టెలివిజన్ ప్రైమ్--టైమ్ ప్రసారాలలోనూ అతడికి చాలా ప్రాధాన్యం లభించింది. 2015లో గుజరాత్‌లో పాటీదార్ సామాజికుల ఆందోళనకు పటేల్ నాయకత్వం వహించినప్పుడు అతడి వయసు 22 సంవత్సరాలే. హార్దిక్ ర్యాలీలు ఆ రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని కుదిపివేశాయి. దానికి గడ్డు పరిస్థితులను సృష్టించాయి. అవి చివరకు 2016లో ముఖ్యమంత్రి ఆనందిబెన్ పటేల్ నిష్క్రమణకు దారితీశాయి. నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీని సవాల్ చేసిన ఆ యువకుడు ఇప్పుడు మరో బీజేపీ ఎమ్మెల్యే! తిరుగుబాటు నుంచి పాలకపక్షం శ్రేణుల్లోకి హార్దిక్ ప్రస్థానం 'గుజరాత్ మోడల్ ఆఫ్ మేనేజింగ్ డిసెంట్' (భిన్నాభిప్రాయాలు, నిరసనలను అణచివేయడంలో గుజరాత్ విధానం)ను విశదం చేస్తుంది. ఒక ఉద్యమాన్ని రాజ్యాధికారంతో అణచివేసేందుకు మీరు ప్రయత్నించవచ్చు లేదా ఆ ఉద్యమ ప్రధాన నాయకులను అధికార రాజకీయ వ్యవస్థలో భాగస్వాములుగా చేసుకోవచ్చు. నిరసనకారుడు ఒక భాగస్వామిగా మారవచ్చు, ఆందోళనకారుడు అస్మదీయుడు కాగలడు. అయితే ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ఇప్పుడు ఎదుర్కోవలసిన ప్రశ్న-- బలవంతపెట్టడం లేదా కలుపుకుపోవడం, లేక ఆ రెండు పద్ధతుల కలగలుపుతో గుజరాత్‌ను పాలించిన రీతిలో విశాల భారత్‌ను పరిపాలించడం సాధ్యమేనా?

ఢిల్లీలో ఇటీవల కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆందోళనకారులపై దమనకాండ ఆ సవాల్‌కు ఒక దృష్టాంతంగా నిలుస్తుంది. భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తలపెట్టిన నిరసనలను భగ్నం చేసేందుకు ఢిల్లీ పోలీసులు ముందస్తుగా సీజేపీ నిరసనకారులను నిర్బంధంలోకి తీసుకున్నారు. ప్రజలు నిరసన ప్రదేశానికి చేరకుండా అవరోధాలు కల్పించారు. వందలాది యువజనులను అదుపులోకి తీసుకుని తాత్కాలిక డిటెన్షన్ సెంటర్లకు తరలించారు. ఈ పరిణామాలను కవర్ చేస్తున్న జర్నలిస్టులు కూడా పోలీసు ప్రతాపాలకు గురయ్యారు. సాధారణంగా ద్వైధీభావంతో వ్యవహరించే సుప్రీంకోర్టు సైతం నిరసన తెలిపే స్వేచ్ఛ ఒక ప్రాథమిక హక్కు అని మరోసారి నొక్కి చెప్పిందంటే పోలీసులు వ్యవహరించిన తీరు ఎంత అప్రజాస్వామికంగా ఉన్నదో అర్థమవుతుంది.

ప్రతిపక్షాల మరో అరాచక ఆందోళనను తాము ఎదుర్కొంటున్నట్టు మోదీ సర్కార్ విశ్వసించి ఉండవచ్చు. విపక్షాల నిరసనను పోలీసులతో అదుపుచేయవచ్చని, రాజకీయ దురుద్దేశాలతో ఆ నిరసనకు పూనుకున్నాయని కొట్టివేయవచ్చని కూడా పాలకులు భావించి ఉండవచ్చు. నిరసనల నిర్వాహకులను అరెస్ట్ చేయడం ద్వారా వాటి ప్రభావాన్ని నివారించవచ్చని వారు అనుకుని ఉండవచ్చు. అయితే ఆ అంచనా పూర్తిగా ప్రమాదకరమైన తప్పుడు ఆలోచనే. ఢిల్లీ పరిణామాలు ఈ విషయాన్నే ధ్రువపరుస్తున్నాయి. ఇది సీఏఏ (పౌరసత్వ చట్ట సవరణ) వ్యతిరేక ఆందోళన కాదు. ఆ సందర్భంలో నిరసనకారులను జాతి వ్యతిరేకులు అని అధికార వర్గాలు నిత్యం నిందించాయి. వారిలో ఒకరైన ఉమర్ ఖలీద్ 2020 నుంచి జైలులో ఉన్నాడు. ఇది మూడు కొత్త వ్యవసాయ చట్టాలపై ప్రజ్వరిల్లిన రైతుల ఉద్యమం కూడా కాదు. ఉద్యమించిన రైతులను ప్రభుత్వం తొలుత ప్రతిఘటించింది. వారిలో కొందరు ఖలిస్థానీలు అని కూడా ఆరోపించింది. అంతిమంగా నవంబర్ 2021లో ఆ మూడు చట్టాలను ఉపసంహరించుకోవడం మోదీ సర్కార్‌కు అనివార్యమయింది. ఈ ఉదంతాలు అన్నీ ప్రజా ఉద్యమాలను ఎదుర్కోవడంలో ప్రభుత్వ సంసిద్ధతను తెలియజేశాయి. ప్రస్తుత ఉద్యమం విసురుతున్న సవాల్ స్వభావాన్ని ప్రభుత్వం అర్థం చేసుకున్నదా లేదా అన్నది ఈ నాటి ఒక ముఖ్యమైన ప్రశ్న.

ఎందుకంటే ఇది కాంగ్రెస్, రాహుల్‌గాంధీ లేదా కొన్ని ప్రాంతీయ రాజకీయ పక్షాలతో వ్యవహరించడమంత తేలికైన విషయం కాదు, బీజేపీకి ఒక శక్తిమంతమైన ఎన్నికల యంత్రాంగం ఉన్నది. గత పదేళ్లుగా ఆ పార్టీ జాతీయ, రాష్ట్ర స్థాయి ఎన్నికలలో అప్రతిహతంగా గెలుస్తూ వస్తోంది. ఎన్నికలు వచ్చినప్పుడు సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ ఉన్నా, లేకపోయినా తమ ప్రత్యర్థులతో సమర్థంగా పోటీ పడేందుకు అవసరమైన సమస్త వనరులు తమకు ఉన్నాయనే ధీమా బీజేపీ నాయకులకు ఉన్నది. అయితే ప్రస్తుత సవాల్ ఒక సంప్రదాయ రాజకీయ పక్షం నుంచి వచ్చింది కాదు. రాజకీయ నాయకుల తీరుతెన్నుల పట్ల ఏ మాత్రం సహనం లేని యువ భారతీయులు విసిరిన సవాల్ అది. సంప్రదాయ రాజకీయ ప్రత్యామ్నాయాలను కూడా వారు విశ్వసించరు. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే పాలకులతో ఘర్షణపడినప్పుడు వారు కోల్పోయేది కూడా ఏమీ లేదు. మరి ఇటువంటి యువ భారతీయుల నుంచి సవాల్ ఎదురయినప్పుడు పాలకులు ఎలా ప్రతిస్పందించాలి? వారి ఆగ్రహం పాలకులకు పూర్తిగా ఒక భిన్నమైన రాజకీయ సవాల్‌ను విసిరింది, సందేహం లేదు. ప్రతిస్పందన కూడా భిన్నమైన రీతిలో ఉండితీరాలి. అయితే తాము ఎదుర్కొంటున్న శక్తిని మోదీ ప్రభుత్వం తక్కువగా అంచనా వేసిందని భావించేందుకు ఆస్కారమున్నది. గత మేలో సీజేపీ తొలుత ప్రజాజీవితంలో ప్రత్యక్షమయినప్పుడు ప్రభుత్వమూ, దాని మద్దతుదారులు దానిని కొట్టివేశారు, తేలికగా తీసుకున్నారు. గౌరవప్రదంగా లేని పేరు, మీమ్స్ ఆధారిత రాజకీయాలు దానిని దూషణ భూషణలకు గురిచేశాయి. సీజేపీతో వచ్చే ముప్పు ఏమీ లేదని భావించినందునే జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శనకు దానిని అనుమతించారు. అయితే నీట్ ప్రశ్నపత్రాల లీక్ విషయంలోను, తమ భవిష్యత్తు విషయంలోనూ యువ భారతీయుల వ్యాకులత, ఆగ్రహావేశాలు అంత తేలిగ్గా సమసిపోయేవి కావు. సీజేపీ ఉద్యమం విద్యార్థులు, యువజనులకే పరిమితం కాకుండా విశాల ప్రజాశ్రేణుల మద్దతును పొందింది. నీట్ ప్రశ్నపత్రాల వివాదంపై ప్రభుత్వ ప్రతిస్పందన రాజకీయ పర్యవసానాలకు దారితీసింది. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనివార్యమయింది. ప్రస్తుత ఉద్యమం ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా జరుగుతోంది. ప్రతిపక్షాలు ఉద్యమించీ ఉద్యమించీ అలసిపోయి మిన్నకుండి పోతాయని ప్రభుత్వం భావిస్తుందేమో. కానీ నిరసనకారుల పట్ల పోలీసులు వ్యవహరించిన దృశ్యాలు ప్రజల మనః ఫలకాల నుంచి అంత త్వరగా చెరిగిపోతాయా? యువ నిరసనకారులపై హిందూ రక్షాదళ్ అనే హిందుత్వ బృందం దాడుల విషయమేమిటి? అటువంటి సంఘటనలపై విచారణ తప్పనిసరి. వాటికి జవాబుదారీతనం లేకపోతే ఎలా? మౌనం వహించడం సరికాదు. యువజనులపై పోలీసుదాడుల దృశ్యాలు డిజిటల్ విశ్వంలో వెన్వెంటనే వ్యాపించాయి. ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే టీవీ చానెళ్లు సైతం ఆ ఉదంతాలకు సంబంధించిన వార్తల ప్రసారాన్ని ఉపేక్షించలేకపోయాయి. ఇక్కడ తరాల అంతరం కూడా స్పష్టంగా కనిపిస్తోంది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేయడం నేర్చుకోవడానికి ప్రయత్నిస్తున్న మంత్రులు, రాజకీయవేత్తలు ఉన్న ప్రపంచం... రాజకీయ సమాచారాన్ని స్వతస్సిద్ధంగా సృష్టించి, పంచుకుంటూ, స్పందిస్తున్న యువజనులు ఉన్న ప్రపంచం ఒకటి కావు. అవి పూర్తిగా భిన్నమైనవి. ఒక మంత్రి పక్కా ప్రణాళికతో అత్యంత జాగ్రత్తగా రూపొందించిన సందేశం ప్రజలలోకి విస్తృతంగా వెళ్లవచ్చు. అయితే వారు దానికి ఎలా స్పందించాలో అది నిర్దేశించలేదు. డిజిటల్ ప్రజారంగం ఒక టెలివిజన్ స్టూడియోకు భిన్నమైనది. టీవీ స్టూడియోలో అయితే ఎవరు, ఎప్పుడు మాట్లాడాలో ప్రభుత్వం నిర్ణయించగలదు. డిజిటల్ విశ్వం విషయంలో అటువంటిది కుదరదు. ఈ కారణంగానే ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవల్సిన అవసరమున్నది. ప్రజాస్వామిక జవాబుదారీతనం అనేది ఉద్యోగాలు, ధరల పెరుగుదల, పరీక్షల నిర్వహణ, తమ భావి అవకాశాలపై వ్యాకులతల నుంచి వేరుగా ఉండే అంశం కాదని యువ భారతీయులు భావిస్తున్నారు. ఈ దృష్ట్యా ప్రస్తుత ఆందోళనల పట్ల మోదీ ప్రభుత్వం భిన్న దృక్పథంతో వ్యవహరించవలసిన అవసరమున్నది. భారత్ అంటే కేవలం గుజరాత్ మాత్రమే కాదు కదా. గుజరాత్ నమూనా పూర్తిగా ఒక అత్యంత కేంద్రీకృత రాజకీయ నాయకత్వం ప్రాతిపదికన రూపొందింది. ప్రభావశీల నాయకుడు దానికి కీలకం. ఆయన నేతృత్వంలోని ప్రాబల్య పార్టీ రాజకీయ కథనాలను ప్రభావితం చేస్తోంది. అయితే భారతదేశ వైశాల్యమూ, వైవిధ్యమూ, ప్రజాస్వామిక సంస్థలు మరింత సర్దుబాటు దృక్పథంతో కూడిన నాయకత్వ శైలిని డిమాండ్ చేస్తున్నాయి. ఈ వాస్తవాన్ని అంగీకరించాలి. అంగీకరించడమంటే ప్రతి నిరసన బృందమూ చేసే ప్రతి డిమాండ్‌ను విధిగా ఆమోదించాలని కాదు. శాంతి భద్రతలను కాపాడటమనేది ప్రభుత్వాల చట్టబద్ధ బాధ్యత. నిరసనకారులు హింసాకాండకు పాల్పడినట్టు గట్టి సాక్ష్యాధారాలు ఉన్నప్పుడు అందుకు వారిపై చర్య తీసుకోవల్సిందే. అయితే చట్టాన్ని అమలుపరచడం, భిన్నాభిప్రాయాన్ని ముప్పుగా పరిగణించడం మధ్య మౌలిక తేడా ఉన్నది. ఆందోళనకారులతో చర్చించడం వారి షరతులకు లోబడడం ఎంత మాత్రం కాదు. విమర్శకుల వాదనలను వినేందుకు సుముఖత చూపడం వల్ల అధికారం తగ్గదు. అది అధికారాన్ని మరింత విశ్వసనీయం చేస్తుంది. మరి మేలుతర నిర్ణయాన్ని తీసుకోవడం ఎలా? ప్రతి నిరసన ప్రభుత్వ విధానాన్ని ప్రభావితం చేసేందుకు అనుమతించాలా లేక ఇబ్బందులు కలిగించిన ప్రతి నిరసనను అణచివేయాలా అనే వాటి మధ్య ఒకదానిని ఎంచుకోవడం సరైన నిర్ణయం కాబోదు. భిన్నాభిప్రాయాన్ని అదుపు చేసేందుకు ప్రయత్నించే రాజకీయ నిర్వహణ నమూనా, భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేయడమనేది ప్రజా జీవితంలో ఒక అనివార్య భాగమని ఆమోదించే ప్రజాస్వామిక నమూనా మధ్య ఒక దానిని ఎంపిక చేసుకోవాలి. తదుపరి ఘర్షణ ప్రారంభమయ్యేలోగా నిరసనకారులతో చర్చలు జరిపేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నదా లేదా అనేది ఒక ప్రధాన ప్రశ్న. చర్చలు జరిపేందుకు సిద్ధంగా లేనిపక్షంలో నిరసనలు, ప్రతి నిరసనలతో పరిస్థితులు అల్లకల్లోమయ్యే అవకాశమున్నది. 2027లో తదుపరి అసెంబ్లీ ఎన్నికల క్రమం ప్రారంభమయ్యేదాకా అవి కొనసాగుతాయి. పరిస్థితులు అలా ఉండటం ఎంతమాత్రం శుభసూచకం కాదు.

# కాలంతోపాటు మారుతూనే ఉన్నాం!

విప్లవ రచయితల సంఘానికి (విరసం) కాలం చెల్లిందని విక్టర్ విజయ్‌కుమార్ రాశారు (వివిధ, 21.09.2026). విరసం ఏర్పడిన కొత్తల్లో సాహిత్యంలోకి నక్సలైట్లు జొరబడ్డారని, ఆ సంస్థను నిషేధించాలని విశ్వనాథ సత్యనారాయణ, నోరి నరసింహ శాస్త్రి ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పుడు ఏ మర్యాద అడ్డు వచ్చిందో, లేక మరీ అలా అంటే తన ఉదారవాద మేధో ముసుగు తొలగిపోతుందనుకున్నారో తెలియదుగానీ విజయ్‌కుమార్ ఆ మాట అనలేదు. కానీ సంస్థను రద్దు చేసుకోమని, రెండేళ్ల విరామం ప్రకటించమని విరసానికి సలహా ఇచ్చారు. విరసానిది కాల దోషం పట్టని భవిష్యత్ నిర్మాణ ప్రయత్నం. ఈ ప్రయాణంలో తన స్వీయ విమర్శను ప్రచురించిన సందర్భాలు కూడా ఉన్నాయి. తన గురించి పరిశీలకులు ఏమనుకుంటున్నదీ చాలాసార్లు బహిరంగంగానే అడిగి తెలుసుకున్నది. వాటితో తన కార్యాచరణను మెరుగుపరుచుకున్నది. విప్లవానికి నష్టం చేసే సూచనలను చర్చించి పక్కన పెట్టింది. ప్రస్తుతం విప్లవోద్యమం తాత్కాలికంగా ఓడిపోయింది. ఇది మన కాలానికి కొత్త పరిస్థితి. కానీ, చరిత్ర చెప్పే గుణపాఠాలు నేర్వకుండా చరిత్రను మార్చే సృజనాత్మక, మానవీయ, ప్రజాస్వామిక కృషికి మానవాళి పూనుకోలేదు. ఈ క్రమమంతటా మానవ ఆవిష్కరణలు, సాహిత్యం, కళలు వర్గపోరాట శాస్త్రంలో సంలీనమవుతుంటాయి. తన కాలానికి విరసం ఈ చెమటచుక్కల మేధో సంచిత జ్ఞానానికి వారసురాలు. దీన్ని వదిలేయడమంటే కాడి పడేసి తన దారి తను చూసుకోవడమే. విరసం ఈ పని చేయకపోవడమే విజయ్‌కుమార్‌కు కంటగింపు. ఈ మేధో వాతావరణం అర్థం కాకుంటే, విరసంపై దాడుల స్వభావం గ్రహించలేం. విప్లవ రాజకీయాల అవసరాన్ని తిరస్కరించడమే ఇలాంటివాళ్ల అసలు ఉద్దేశం. విరసం సాహిత్య కృషి లేదన్నది విజయ్ కుమార్ విమర్శా? అయితే వర్గపోరాట రూపాల నూతన వ్యక్తీకరణలుగా ఆనాటి భూషణం 'కొండగాలి', అల్లం రాజయ్య 'కొలిమంటుకున్నది' నుంచి ఇప్పటి పాణి 'అనేక వైపుల', నల్లూరి రుక్మిణి 'చుక్క పొడుపు' దాకా నవలలు, కథలు చదవాలి. సమాజ గమనాలనూ, జీవన సంక్షోభాలనూ, ధిక్కార ఆచరణలనూ విప్లవ సాహిత్యం ఎట్లా చిత్రిస్తున్నదో చదివి చర్చిస్తే చాలా మంచిది. విరసం పత్రికలతో సహా ఈ సాహిత్యమంతా పబ్లిక్ డొమైన్‌లో ఉన్నదే. 'వియ్యుక్క' కథలు ఇంగ్లీష్‌లోకి అనువాదమయ్యాయి. త్వరలో లాటిన్, ఇతర విదేశీ భాషలలోకి వెళుతున్నాయి. మిగతా విరసం ప్రచురణలు ఇంగ్లీషు, హిందీ, పంజాబీ, ఒడియా, తమిళం,



మలయాళం, కన్నడ, బెంగాలీ బాషాల్లోకి అనువాదం అయ్యాయి. విప్లవోద్యమ రచయితలు, విరసం సభ్యులు విప్లవ సాహిత్యోద్యమంలో భాగం. మార్క్సిస్టు- లెనినిస్టు రాజకీయాలకు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలతో ప్రాచుర్యం కల్పించిన సాయిబాబా కవిత్వాన్ని, విరసం పూర్వ కార్యదర్శి కళ్యాణరావు నవలను ముందుపెట్టి ఆ రాజకీయాలపైనే విజయ్‌కుమార్ దాడికి దిగారు. పైగా సామ్రాజ్యవాదం అనే పదమే ఇష్టపడలేదు. దళిత, ఇతర అస్తిత్వాలను విరసానికి పోటీ పెట్టాలని ప్రయాస పడ్డారు. "బ్రాహ్మణీయ" అనే పదం కరపత్రంలో మూడుసార్లే మేం వాడామనేది ఆయన విమర్శ. గత పదేళ్లుగా బ్రాహ్మణీయ హిందూత్వ భావజాల వ్యతిరేక వ్యూహాన్ని సాహిత్య, ఐక్యసంఘటనా రంగంలో నిర్మించే పనిలో విరసం ఉంది. ఇది కులం, పితృస్వామ్యం, సనాతన ధర్మం, బ్రాహ్మణీయ పునాదులపై నిర్మాణమైన ఫాసిజం. కార్పొరేట్ పెట్టుబడి అవసరాలు తీర్చడానికి వచ్చిన ఫాసిజం. ఇది బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం అనీ, కార్పొరేట్ హిందుత్వ ఫాసిజం అనీ విరసం సూత్రీకరించింది. యూరప్ కంటే ఇండియా నిర్దిష్టత చాలా విషయాల్లో భిన్నం. ఇక్కడ భూస్వామ్యానికి కులం ఉంది. అది మతానికి, సంస్కృతికే పరిమితం కాదు. దళారీ, నిరంకుశ బూర్జువాతో కలిసి సామ్రాజ్యవాద ప్రయోజనాల కోసం ఇక్కడ కుల భూస్వామ్యం పని చేస్తోంది. అర్ధ భూస్వామ్య స్వభావం ఇది. పాత భూస్వామ్యం ఇప్పుడు లేకపోవచ్చుగాని, కుల భూస్వామ్య లక్షణాలతో కొత్త పెత్తందారులు గ్రామాల్లో తిష్ట వేసుకున్నారు. కార్పొరేట్, సామ్రాజ్యవాద పరిభాషలో పోస్టు మోడ్రనిజంతో పెనువేసుకుని మాట్లాడుతున్న వాళ్లు పట్టణాల్లో తయారయ్యారు. ఒక పక్క ఫాసిస్టులు ఆచరణలో రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోంటే, ఇంకో పక్క సిద్ధాంత రంగంలో రాజ్యాంగవాదం ప్రబలింది. ఫాసిజానికి వ్యతిరేకంగా ఉదారవాద, పీడిత అస్తిత్వ శక్తులతో కలిసి పని చేస్తూనే, రాజ్యాంగవాదాన్ని సిద్ధాంత స్థాయిలో విరసం ఎదుర్కొంటోంది. అధికారం ఒకేచోట కేంద్రీకృతం కావడం, అతివాద జాతీయవాదం, మనుషుల కంటే దేశం గొప్ప అనే భావజాలమే ఫాసిజం అని విజయ్‌కుమార్ అంటున్నారు. కానీ మన దేశంలో ఫాసిజం అంత స్వల్పమైంది కాదు. ఏది తోస్తే అదే ఫాసిజం అంటే కుదరదు. ఫాసిజం బారి నుంచి సమాజాన్ని, ముస్లిం తదితర సమూహాలను బైటపడేయడానికి ఈ ఆలోచనలు పనికి రావు.

విజయ్‌కుమార్‌కు ఇష్టం లేకపోవచ్చుగాని ప్రభుత్వ విధానాల ద్వారా దళారీ బూర్జువా అనే మాట సమకాలీనంగా ప్రజల అనుభవంలోకి వచ్చింది. సామ్రాజ్యవాదుల ప్రయోజనాలతోపాటు తన ప్రయోజనాలూ తీర్చుకొనే వర్గంగా అది ఎదిగింది. భూస్వామ్యం, దళారీ, బూర్జువా వంటి మాటలకు కాలం చెల్లిపోయిందంటే ఫాసిస్టు వ్యతిరేక పోరాటానికి హానీ తలపెట్టడమే. మారుతున్న సామ్రాజ్యవాద వ్యూహాలకు తగినట్లు సేవ చేస్తున్న దళారీ బ్యూరాక్రటిక్ శక్తులను గుర్తించకపోతే భారత పెట్టుబడిదారీ విధానం అర్థం కాదు. కులం అర్థం కాదు. మరే పీడిత అస్తిత్వం అర్థం కాదు. కొత్త కార్మిక సంపుటి గిగ్ వర్కర్ల ప్రస్తావన విక్టర్ విజయ్‌కుమార్ సరిగ్గానే చేశారు. కానీ, ఆయన ఛీత్కరించే వర్గపోరాట సిద్ధాంతాన్ని, అదనపు విలువ సిద్ధాంతాన్ని ఈ అన్ని మార్పులూ రుజువు చేస్తున్నాయి. ఈ కార్మికుల అనుభవాలను సాహిత్యంలోకి తేవాల్సి ఉంది.

## ఆర్కే-5కాలనీలో ఘనంగా అన్నప్రసాద వితరణ..

**దుర్గామాత సన్నిధిలో అన్నదానం ప్రారంభించిన మేయర్ దర్శిమధుకర్**




**మంచిర్యాల,అక్టోబర్19(సూర్యరేఖ)** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆర్కే-5 కాలనీలో శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు, సురేఖమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని మేయర్ దర్శి మధుకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. అమ్మవారి ఆశీస్సులతో ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండి నియోజకవర్గ ప్రజలకు మరింత సేవ చేయాలని,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు మేయర్ తెలిపారు. ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని అమ్మవారు ప్రసాదించాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ అన్నప్రసాద వితరణ చేపట్టిన నిర్వాహకులను మేయర్ అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మేయర్‌ను మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అగ్గుసాగర్,డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి భూపతి శ్రీనివాస్,డివిజన్ అధ్యక్షుడు దుండే వీరమల్లు,యూత్ అధ్యక్షుడు దలయి ప్రదీప్,డివిజన్ ఉపాధ్యక్షులు గుదువు సింహాచలం,శ్రీధర్,ప్రధాన కార్యదర్శి శేఖర్,స్థానిక కాంగ్రెస్ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## తుల్జాభవాని ఆలయంలో డిసిపి జె.రాఘవేందర్ రెడ్డి,కుల్సుంపుర ఏసిపి తిరుపతి ప్రత్యేక పూజలు.



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్19 (సూర్యరేఖ)** విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని కార్వాన్ భంజావాడి ప్రాంతంలో గల తుల్జాభవాని ఆలయంలో ఆలయ చైర్మన్ పరమేష్ తాండేకర్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు దేదీప్యమానంగా నిర్వహిస్తున్నారు. ఈ పూజాకార్యక్రమాల్లో గోల్కొండ పోలీస్ జోన్ డిసిపి జె.రాఘవేందర్ రెడ్డి,కుల్సుంపుర పోలీస్ డివిజన్ ఏసిపి తిరుపతి పాల్గొని,అమ్మవారిని దర్శించుకొని,ప్రత్యేకపూజలు నిర్వహించి తల్లి కృపకు పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో తుల్జాభవాని ఆలయ కమిటీ మహిళా అధ్యక్షురాలు గులాబ్ బాయి జగ్ తాప్,అధ్యక్షులు తండేకర్ ఆనంద్ రావు,ప్రధాన కార్యదర్శులు రాజేందర్ కుమార్ షిండే,అరవింద్ కుమార్ ఇన్స్‌పెక్టర్,కోశాధికారులు జనజె మోహన్ రావు,సంతోష్ బోలె,బలవంత రావు, బోలె,నందురాజ్ జగ్ తప్,సంతోష్ చారి తదితరులు పాల్గొని భక్తులకు సేవలందించారు.

## బీరప్పగడ్డ డివిజన్‌లో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

**ముఖ్యఅతిథిగ్గా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్**



**బీరప్పగడ్డ,అక్టోబర్19 (సూర్యరేఖ)** బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మహిళలు ,చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. బ్యాంక్ కాలనీలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలకు జీహెచ్ఎంసీ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...విజయదశమి పండుగ ప్రజల జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి,పాడిపంటలతో రాష్ట్రం సస్యశ్యామలంగా వర్ధిల్లాలని, శ్రీదుర్గామాత ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. బ్యాంక్ కాలనీలోని దుర్గామాత ఆలయం వద్ద ప్రతి సంవత్సరం సద్దుల బతుకమ్మ వేడుకలను పరిసర కాలనీల ప్రజల సహకారంతో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా బ్యాంక్ కాలనీ పార్కులోని బతుకమ్మ పాండ్‌లో బతుకమ్మల నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. సద్దుల బతుకమ్మ వేడుకలతో బ్యాంక్ కాలనీతో పాటు బీరప్పగడ్డ పరిసర ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి,పాటలు పాడుతూ సంబరాల్లో పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో ఘనంగా విజయదశమి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి..

**నేడు ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో జమ్మిపూజ, రావణ దహనం,సాంస్కృతిక కార్యక్రమాలు**

**దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందముల పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్,అక్టోబర్19(సూర్యరేఖ)** ఉప్పల్‌లో విజయదశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఉప్పల్ దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు పూర్తయ్యాయి. సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ మున్సిపల్ స్టేడియాన్ని ఉత్సవాలకు సిద్ధం చేశారు. మంగళవారం సాయంత్రం 6:30గంటలకు నిర్వహించనున్న విజయదశమి వేడుకల్లో భాగంగా జమ్మి పూజ,రావణ దహనం, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఉత్సవాల ఏర్పాట్లను సోమవారం మందముల పరమేశ్వర్ రెడ్డితో పాటు సమితి సభ్యులు పశికంటి నాగరాజు,ఈగ ఆంజనేయులు ముదిరాజ్,సుంకు శేఖర్ రెడ్డి, పాలదుగు సంతోష్,మంద మురళీకృష్ణ రెడ్డి,అమర్, సత్యం,మహిపాల్ రెడ్డి,నాని,జిత్తు,బంటి తదితరులు పరిశీలించారు. కార్యక్రమాలకు వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే ఈ వేడుకల్లో భక్తులు, ప్రజలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉప్పల్ దసరా ఉత్సవసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందముల పరమేశ్వర్ రెడ్డి కోరారు.

## జైమాతాదీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా దేవీనవరాత్రి ఉత్సవాలు..

**ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నదానం..**



**రామంతాపూర్,అక్టోబర్19(సూర్యరేఖ):** జైమాతాదీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని,అమ్మవారి ఆశీస్సులు పొందారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు,స్థానిక కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేయడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్న నిర్వాహకులను పలువురు అభినందించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరవింద్ నగర్ కాలనీ జనరల్ సెక్రటరీ సోమనారాయణ,సెక్రటరీ చుక్కల సత్యనారాయణ,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, అరవింద్ నగర్ కాలనీ సలహాదారు ఆవులగడ్డ శ్రీనివాస్ యాదవ్,మైనం ప్రకాష్,ఏ.లక్ష్మణ్,ప్రేమ్ చంద్, చుక్కల సుమన్,సీహెచ్. లక్ష్మణ్,రాఘవేంద్ర,ప్రణీత్ రెడ్డి,చరణ్ తేజ,సాయికుమార్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## టీమ్ ఎం.కే.నగర్ ఆధ్వర్యంలో ఘనంగా చండీ హోమం

**అమ్మవారి అనుగ్రహంతో నగరం,కుటుంబాలు, వ్యాపారాలు సుఖసంతోషాల తో వర్ధిల్లాలని ప్రార్థన..**




**చిలుకానగర్,అక్టోబర్19(సూర్యరేఖ)** టీమ్ ఎం.కే.నగర్ ఆధ్వర్యంలో అమ్మవారి అనుగ్రహం కోసం చండీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర హోమం ద్వారా నగరం,కుటుంబాలు, వ్యాపారాలు సుఖసంతోషాలు, ఐశ్వర్యంతో వర్ధిల్లాలని నిర్వాహకులు మనస్ఫూర్తిగా ప్రార్థించారు. చండీ అంటే తేజస్సు, శక్తికి ప్రతీక అని, ఆదిశక్తి అమ్మవారి కృపతో ప్రతి ఒక్కరిలోని చెడు, భయం,కష్టాలు తొలగిపోయి నూతన ఉత్సాహం, ఆత్మవిశ్వాసం,శక్తి కలగాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో టీమ్ ఎం.కే.నగర్ మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు. చండీ హోమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన పురోహితులకు టీమ్ ఎం.కే.నగర్ సభ్యులందరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ హోమంలో సంగిస్వామి యాదవ్,పూరి అనిల్ కుమార్,బేకరీ వనమాల కిరణ్ కుమార్,తాటికంటి సంపత్ కుమార్,ఎం.అరుణ్ కుమార్,వెంగళ్ దాస్,నరసింహులు,ఎం.మహేష్, అపాని రమేష్,విశాల్,శుభం,సాయి చిన్న,మదన్ కుమార్ యాదవ్,శ్రీకాంత్ యాదవ్,శ్రీరామ్,శరత్ రెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి ప్రజల జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు నింపాలి..

**మాజీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్ రెడ్డి, మోతె శోభన్ రెడ్డి ఆకాంక్ష**



**సికింద్రాబాద్ అక్టోబర్ 19 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు,గ్రేటర్ హైదరాబాద్ నగర ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు గ్రేటర్ హైదరాబాద్ నగర మాజీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి,తెలంగాణ ప్రభుత్వ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యుడు మోతె శోభన్ రెడ్డి విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను దేశవ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని వారు పేర్కొన్నారు. ఈ పవిత్ర పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఆశలు,ఆనందాలు,సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. జగన్మాత దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రార్థించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధిస్తూ ప్రగతిపథంలో ముందుకు సాగాలని,ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగాలని వారు ఆకాంక్షించారు. సమాజంలో శాంతి,సామరస్యం, ఐక్యత,సోదరభావం మరింత బలోపేతం కావాలని, ప్రజలందరూ పరస్పర ప్రేమాభిమానాలతో కలిసిమెలిసి జీవించాలని పిలుపునిచ్చారు. దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని,ప్రతి ఒక్కరూ ధర్మం, న్యాయం,నిజాయితీ మార్గంలో పయనించాలని వారు సూచించారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడంతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెబుతాయని పేర్కొన్నారు. ఈ విజయదశమి ప్రతి కుటుంబంలో ఆనందాన్ని నింపుతూ,ప్రజలందరికీ విజయాలు, శుభాలు కలిగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు,హైదరాబాద్ నగర ప్రజలకు,తమను ఆదరిస్తున్న అభిమానులకు, శ్రేయోభిలాషులకు మరోసారి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని మోతె శ్రీలత శోభన్ రెడ్డి, మోతె శోభన్ రెడ్డి పేర్కొన్నారు.

## మంద భవానిజగన్ అధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు..



**సికింద్రాబాద్,అక్టోబర్19(సూర్యరేఖ)** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని అంబర్ నగర్‌లో మహిళలు ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మంద భవానిజగన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకున్నారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు,ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ కలిసి జరుపుకోవడం ఆనందాన్ని కలిగించింది. ఈ కార్యక్రమంలో మంద రాజేశ్వరి,మంగ అనుష. రేణుక.రజిత. ఇంద్ర.శెట్టి రజిత, భాగ్యా.టిన.రాజమణి ,మంద స్నేహిత,తిరుమల సంధ్యరాణి ,తిరుమల మమత,ఇందిరాశెట్టి రజినీ,కటకం రేణుక,కనుగుల అనూష,బోద భాగ్య, ఆనందాస్ సరస్వతి,మంగ అనూష,కనుగుల అనసూయ.,ఇతరులు పాల్గొన్నారు

## హనుమాన్ దేవస్థానంలో శాస్త్రోక్తంగా చండీయాగం




**అమీర్ పేట,అక్టోబర్19 (సూర్యరేఖ)** దసరా శరన్నవరాత్రులు పురస్కరించుకొని సనత్ నగర్ హనుమాన్ దేవస్థానంలో చండీయాగం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ యాగంలో బిఆర్ఎస్ సనత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి పాల్గొన్నారు. యాగం అనంతరం ఆయన మాట్లాడుతూ...అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని, సమాజంలో శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులు యాగ పూజాది కార్యక్రమాలలో భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సత్యనారాయణ, ప్రధాన అర్చకులు పరశురాం రవీంద్రాచార్యులు, దుర్గామాత ఆలయ అర్చకులు సుదర్శన చారి, శివాలయ అర్చకులు రిపుంజయశర్మ,సునీల్ జోషి, సూపర్వైజర్ కాటా శ్రీనివాస్ గౌడ్,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్దినీ అలంకారంలో అమ్మవారి దర్శనం..

మహాచండి హోమం,రుద్రాభిషేకం..
భక్తులకు అన్నదానం





**చెన్నూర్,అక్టోబర్19(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా భీమారం మండలంలోని రావిచెట్టు వాడలో సాయిరాం యూత్ దుర్గ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు సోమవారం అమ్మవారు శ్రీమహిషాసుర మర్దినీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి దివ్య అలంకారం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మహా చండి హోమం,రుద్రాభిషేకం,ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదమంత్రాల నడుమ హోమం నిర్వహించి లోకకల్యాణం,ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్ధనలు చేశారు. అనంతరం అమ్మవారికి హారతులు సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.మహిళలు,యువకులు, పెద్దలు,చిన్నారులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.భీమారం మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని,రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలని సాయిరాం యూత్ దుర్గ ఉత్సవ సమితి సభ్యులు ఆకాంక్షించారు.ఉత్సవాల నిర్వహణకు సహకరిస్తున్న భక్తులు,దాతలు,యువత,మహిళలు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకున్న పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

రాజేంద్రనగర్ డివిజన్‌లోని పలు అమ్మవారి మండపాలు,ఆలయాల్లో ప్రత్యేక పూజలు..



**రాజేంద్రనగర్,అక్టోబర్19(సూర్యరేఖ)** నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని ఎర్రబోడ,ఉప్పర్‌పల్లి, హైదర్‌గూడ,శివరాంపల్లిలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలు, ఆలయాలను బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తూ ఉత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఉత్సవాల నిర్వహణ,భక్తుల సందడి,మండపాల వద్ద జరుగుతున్న పూజా కార్యక్రమాలను పరిశీలించారు.నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యతను బలోపేతం చేస్తాయని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి,సీనియర్ నాయకులు ఎర్రోళ్ల యాదయ్య, జీవన్ దాస్,శివముదిరాజ్ ,సదాల వెంకట్ రెడ్డి,రఘుయాదవ్,ఎడ్లకది సూర్యం,సరికొండ దుర్గేష్,వల్లూరి విజయ్,గౌతమ్,సాయితేజ్,అఖిరా,ఆకాష్,నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి పెర్మనెంట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..

కవాడిగూడ జిహెచ్ఎంసి పార్కింగ్ యార్డ్లో ఘనంగా దసరా ఉత్సవాలు..





**హైదరాబాద్,అక్టోబర్19(సూర్యరేఖ)** జిహెచ్ఎంసిలో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ జనసమితి కృషి చేస్తుందని గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ఎం.నరసయ్య పేర్కొన్నారు.కవాడిగూడ పార్కింగ్ యాడ్ లో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఇవ్వలకు ముఖ్యఅతిథిగా హాజరైన నరసయ్య ప్రత్యేక పూజలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిహెచ్ఎంసి లోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు వెల్లడించారు.జిహెచ్ఎంసి ట్రాన్స్పోర్ట్ విభాగం అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ జహీర్ మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ విభాగంతో పాటు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న అన్ని విభాగాల సమస్యల పరిష్కారానికి కోదండరామ్ నాయకత్వంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కవాడిగూడ పార్కింగ్ యాడ్ అసోసియేషన్ అధ్యక్షుడు మాధవరెడ్డి,టిపిటి అధ్యక్షుడు ఉప్పర వెంకటేష్ అసోసియేషన్ నాయకులు ప్రసాద్,రవి,రఫీ,పాండు నాయక్ పర్మెంటు ఉద్యోగస్తుల అసోసియేషన్ నాయకుడు పోచన్న,జనసమితి నగర ఉపాధ్యక్షుడు జైపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కల్లుగీత కార్మిక సంఘం 69వ ఆవిర్భావ దినోత్సవం..

నీలికుర్తి గ్రామంలో జెండా ఆవిష్కరణ..



**మరిపెడ,అక్టోబర్19(సూర్యరేఖ)** కల్లుగీత కార్మిక సంఘం 69వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం నీలికుర్తి గ్రామంలో సోమవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కెజికెఎస్ జిల్లా నాయకులు గాదెగాని కృష్ణగౌడ్ సంఘం జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు గాదెగాని నాగన్న గౌడ్,నీలికుర్తి గ్రామ ఉపసర్పంచ్ పొడిశెట్టి వినోద్,చామకూరి రాము,ఆకుల ఉప్పలయ్య,ఆకుల వెంకన్న,చిత్తలూరి ఉప్పలయ్య,మారగాని నరసయ్య,మారగాని పెద్ద నరసయ్య,బంటు వెంకన్న,పొన్నం వీరన్న,పొన్నం నాగరాజు,చిత్తలూరి రామ్మూర్తి,బాల మల్లయ్య,బాల సత్తయ్య,బాల వెంకన్న,ఆలేటి నందు,ఆకుల హరికృష్ణ,గంధసిరి అవిలయ,పొన్నం మల్లయ్య,పొన్నం సోమన్న,గాదెగాని శివ,తండా ఉప్పలయ్య,తండా సత్తయ్య,మారగాని వీరన్న,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి బతుకమ్మ, ఆ సంప్రదాయాలను కాపాడుకొందాం..

జీవన్ సింగ్



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్19 (సూర్యరేఖ)** తెలంగాణ తీరు తెన్నెలు ప్రతిబింభించే రీతిలో ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిదిరోజుల పాటు సాగిన పూల పండుగ ఆదివారం సద్దుల బతుకమ్మతో వైభవంగా ముగిసిన సందర్భంగా భారత రాష్ట్ర సమితి జియాగూడ డివిజన్ ఆధ్వర్యంలో పురాణాపూల్ మూసి పరివాహక ప్రాంతంలో బతుకమ్మలకు స్వాగత వేదిక వేదిక ఏర్పాటు చేసిన నాయకులూ బతుకమ్మలకు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భారాస పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ హాజరు అయ్యారు. నిర్వాహకులు పార్టీ సీనియర్ నాయకులు దిలీప్ కుమార్,నరహరిచారి,శ్రీనివాస్ గుప్తా,తదితర నాయకులు, కార్యకర్తలు ఠాకూర్ జీవన్ సింగ్ శాలువాతో సత్కరించి,జ్ఞాపికను అందజేశారు. బతుకమ్మలతో వచ్చిన మహిళా మూర్తులకు జీవన్ సింగ్ చేతుల మీదుగా బహుమతులను,జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి,సంప్రదాయాలతో అత్యంత ఘనంగా జరుపుకునే బతుకమ్మ వేడుక ప్రపంచానికే దిక్సుచి అన్నారు.

## మృతుల కుటుంబాలకు ఉద్యోగాలు,మూడు ఎకరాల భూమి ఇవ్వాలి..

నస్పూర్ ప్రమాద బాధితుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి..



**మందమర్రి,అక్టోబర్19(సూర్యరేఖ)** నస్పూర్ క్రాస్‌రోడ్డు వద్ద గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఆరుగురు మహిళల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు మూడు ఎకరాల చొప్పున భూమి కేటాయించాలని పెద్దపల్లి పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు బి.సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రమాద బాధిత కుటుంబాలకు రూ.25వేల ఆర్థిక సాయం అందించి ప్రభుత్వం చేతులు దులుపుకోవడం సరికాదని విమర్శించారు.బాధిత కుటుంబాలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని కోరారు.మందమర్రి, రామకృష్ణాపూర్ ప్రాంతాల్లో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని,లక్ష జనాభా ఉన్న ఈప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు లేక యువత చెడు అలవాట్లకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మంత్రి ఇచ్చిన 40వేల ఉద్యోగాల హామీని నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.ఈ ప్రాంతాల యువతకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే ఓపెన్‌కాస్ట్ గనులకు బదులుగా భూగర్భ బొగ్గు గనులను ప్రారంభించి మందమర్రి, రామకృష్ణాపూర్ ప్రాంతాల ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వాసాల సంపత్,రాష్ట్ర ఎండీ షరీఫా,ప్రధాన కార్యదర్శి కారం రాజు,మహిళా అధ్యక్షురాలు జూపాక సంధ్య, బునేని సుగుణ,ఉపాధ్యక్షులు కరేడే తిరుపతి,స్వప్న, విశాలక్ష్మి, అహల్య,జ్యోతి, పార్వతమ్మ,రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ సెక్షన్ జలమండలి కార్యాలయంలో ఘనంగా ఆయుధ పూజ ..



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్19(సూర్యరేఖ)** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని గోల్కొండ సెక్షన్ జలమండలి కార్యాలయంలో టెక్నీకల్ అధికారి బి.నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఉద్యోగులు సంప్రదాయబద్ధంగా ఆయుధ పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా జలమండలి శాఖ విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు, వాహనాలకు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భముగా వారు మాట్లడుతూ...విజయదశమి ముందు రోజున ఆయుధాలకు పూజలు నిర్వహించడం వల్ల విజయం కలుగుతుంది అని నమ్మకం..మనం ఆయుధాలుగా నిర్వహించవలసిన వస్తువులు శుభ్రం చేసే పువ్వుల పసుపు కుంకుమలతో అలంకరించాలని,ప్రతి రంగంలో యంత్రాలకీ విజయదశమి దశమికి ఒక్క రోజు ముందు ఈ ఆయుధాలు పూజలు నిర్వహిస్తారని దీనివల్ల విజయం సాధిస్తారని హిందువుల విశ్వాసం అన్నారు.ప్రజలకు జీవనాధారం తాగునీరని,ప్రజలకు అవసరమైన తాగు నీటిని శుభ్రపరిచి అందించేందుకు నిరంతరం సేవలందించే జలమండలి ఉద్యోగులు,సిబ్బంది క్షేమంగా ఉండాలని,నగర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఇందర్ రాజ్,రామచంద్ర, రాకేష్,షెరీఫ్,సందీప్,మల్లేష్,యాదగిరి,రాజు తదితర ఉద్యోగులు పాల్గొని సంబరాలు జరుపుకొన్నారు.

## అమ్మవారి కృపాకటాక్షాలు భక్తులపై ఉండాలి..

కంతా అర్వణ్ కుమార్



**నాంపల్లి,హైద్రాబాద్, అక్టోబర్19 (సూర్యరేఖ)** లంగర్ హౌస్ డివిజన్ పరిధిలోని కిషన్ గూడలో శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో దసరా దేవి నవరాత్రులను పురస్కరించుకొని ఏర్పాటు చేసిని మండపంలో ప్రతిష్టించిన దుర్గామాత పూజాకార్యక్రమాలల్లో ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు కంతా అర్వణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి దర్శనానికి భారీ సంఖ్యలో విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులైన భక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు,అన్నప్రసాద వితరణ గావించారు. ఈ సందర్భముగా నిర్వాహకులు శ్రీనివాస్,రమేశ్, శ్రీనివాస్, బల్లు,నర్సింగ్ రావు తదితరులు ఆలయ మర్యాదలతో కంతా అర్వణ్ కుమార్ ను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భముగా కంతా అర్వణ్ మాట్లాడుతూ...అమ్మవారి కృపాకటాక్షాలు భక్తులపై ఉండాలని,ప్రజలు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగిందన్నారు.

# మైలార్‌దేవ్‌పల్లి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి

## పేకాటపై టాస్క్‌ఫోర్స్ ఉక్కుపాదం..

మందమర్రి శివారులో దాడులు.. ఆరుగురు పట్టివేత



**మందమర్రి,అక్టోబర్19(సూర్యరేఖ)** డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్న వారిపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు కొరడా ఝుళిపించారు. మందమర్రి పోలీస్‌స్టేషన్ పరిధిలోని శివారు ప్రాంతంలో నిర్వహించిన దాడుల్లో ఆరుగురిని సోమవారం అదుపులోకి తీసుకున్నారు.వారి నుంచి రూ.86,230నగదుతో పాటు ఆరు సెల్‌ఫోన్లు, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.పేకాట నిర్వహిస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు నార్కోటిక్ టీమ్/టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్‌రావు నేతృత్వంలో ఎస్ఐ దీకొండ రమేష్, ఆర్ఎస్ఐ ప్రవీణ్,సిబ్బంది సంయుక్తంగా దాడులు చేపట్టారు.ఈ సందర్భంగా వడ్డే కుమార్,దురిశెట్టి శ్రీనివాస్,కర్ణ వెంకటేష్,సల్లు సతీష్,సల్ల సాధానందం, కొట్టే కిషోర్‌లను అదుపులోకి తీసుకున్నారు.వీరిలో కొందరు మందమర్రి పరిసర ప్రాంతాలకు, మరికొందరు బెల్లంపల్లి ప్రాంతానికి చెందినవారిగా గుర్తించారు. పట్టుబడిన వారిని,స్వాధీనం చేసుకున్న నగదు,సెల్‌ఫోన్లు,బైక్‌ను తదుపరి చర్యల కోసం మందమర్రి పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు.ఈ ఘటనపై పోలీసులు చట్టపరమైన చర్యలు చేపట్టనున్నారు.

## మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ..

సర్పంచ్ బానోత్ బద్రు..

ఎలమంచిలి తండాలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటిన సర్పంచ్



**మరిపెడ,అక్టోబర్19(సూర్యరేఖ)** మొక్కల పెంపకంతోనే పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని ఎలమంచిలి తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ బద్రు అన్నారు.సోమవారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎలమంచిలి తండాలో గ్రామ అభివృద్ధిలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ బద్రు మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ఎంతో అవసరమని తెలిపారు.గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.నాటిన మొక్కలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని,గ్రామ ప్రజలు మొక్కల సంరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. పచ్చదనంతో ఎలమంచిలి తండాను సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరన్న,జిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గానగర్ కాలనీలో జయదుర్గాదేవి ఆలయాన్ని దర్శించుకున్న

సీపీఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు జె.ఆనంద్ గౌడ్

కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు..

ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘన సన్మానం



**రాజేంద్రనగర్,అక్టోబర్19 (సూర్యరేఖ):** దుర్గానగర్ కాలనీలోని జయ దుర్గాదేవి ఆలయంలో సీపీఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు జె.ఆనంద్ గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,కుటుంబ సభ్యులతో కలిసి మొక్కులు సమర్పించారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆలయానికి విచ్చేసిన జె.ఆనంద్ గౌడ్‌కు ఆలయ కమిటీ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికారు.అనంతరం ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు టి.దేవదాస్ గౌడ్,కుమార్,రామకృష్ణ,సంతోష్,టీచర్ రెడ్డి,గోపాల్, వెంకటేష్, యాదయ్యగౌడ్,ప్రవీణ్ పంతులు తదితరులు పాల్గొన్నారు. ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం,కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకోవడం పట్ల ఆలయ కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది.



మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకలు,దాండియా సంబరాల్లో సందడి..



**రాజేంద్రనగర్,అక్టోబర్19(సూర్యరేఖ)** దేవీ నవరాత్రులు,దసరా ఉత్సవాల్లో భాగంగా నవరాత్రుల చివరి రోజు సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలలో మహిళలు నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు,రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.బీజేపీ మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు,స్థానిక మహిళలు ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆయన పాల్గొని మహిళలతో కలిసి సందడి చేశారు.అనంతరం ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మత జాగరణ,హారతి కార్యక్రమాల్లో పాల్గొని భక్తులను,స్థానిక ప్రజలను పలకరించారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించిన మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలను అభినందించారు.వేడుకల నిర్వహణకు సహకరించిన స్థానిక యువ నాయకులను ప్రత్యేకంగా ప్రశంసించారు. తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల్లో ఐక్యతను,ఆనందాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలందరూ అమ్మవారి చల్లని ఆశీస్సులతో సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరి జీవితాల్లో అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ ప్రజలందరికీ ముందస్తుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ డివిజన్ అధ్యక్షుడు అడికె జనార్ధన్,బీజేపీ యువనాయకులు శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,దుర్గేష్,నికేష్ రెడ్డి,రమేష్ రెడ్డి,కార్తీక్ రెడ్డి,మహిళా నాయకులు జ్యోతి,సుధా, పూర్ణ,భవ్య,శిరీష,మాధవి,లక్ష్మి,అంజమ్మతో పాటు మాతా రాణి సమాజ్ హౌసింగ్ బోర్డు కమిటీ సభ్యులు బోల మోడీ, మురారిచౌదరి, పాండే,కేశవ్, సూరత్ సింగ్ తదితర స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాణిక్యమ్మకాలనీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేసిన ఆడపడుచులు



**రాజేంద్రనగర్,అక్టోబర్19(సూర్యరేఖ)** రాజేంద్రనగర్‌లోని మాణిక్యమ్మ కాలనీలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.దేవీ నవరాత్రుల ముగింపు సందర్భంగా చివరి రోజు ఆడపడుచులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి వేడుకల్లో పాల్గొన్నారు.వివిధ రకాల పూలతో బతుకమ్మలను అలంకరించి అమ్మవారికి సమర్పిస్తూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు.అమ్మవారి ఆశీస్సులతో కుటుంబ సభ్యులందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు .తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పత్యారా సువర్ణ,శిరీష,వాసవి,శ్రావణి,పవిత్ర, లావణ్య,లక్ష్మి, సౌందర్య, సునీత, అరుణ,అన్నపూర్ణ,పత్యారా శిరీష,మానస తదితర మహిళలు పాల్గొన్నారు.

## జై భజరంగ్‌దళ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు..



**సికింద్రాబాద్,అక్టోబర్19 (సూర్యరేఖ)** సికింద్రాబాద్ బాబూజీనగర్ సవరాల బస్తీలో శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జై భజరంగ్‌దళ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి.వరాహి కన్స్ట్రక్షన్స్ బిల్డర్ సాయి కృష్ణ నేతృత్వంలో ఆయన కుటుంబ సభ్యుల భాగస్వామ్యంతో ఉత్సవాల చివరి రోజు ప్రత్యేక హోమ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ తెల్లవారుజామున 4గంటలకు హోమ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.చివరి రోజు నిర్వహించిన ప్రత్యేక హోమంలో సాయి కృష్ణ కుటుంబ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు,స్థానిక భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.భక్తి,సేవాభావంతో నిర్వహించిన ఈ నవరాత్రి ఉత్సవాల్లో స్థానిక ప్రజలు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు సహాయం, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## పరిశుభ్రమైన పట్టణమే లక్ష్యం..

పట్టణ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి..

మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి

మరిపెడ 1వ వార్డులో పారిశుధ్య,జంగిల్ క్లీనింగ్ పనుల పరిశీలన..



**మరిపెడ,అక్టోబర్19(సూర్యరేఖ)** పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి తెలిపారు.సోమవారం మరిపెడ పట్టణంలోని1వ వార్డులో కొనసాగుతున్న పారిశుధ్య,జంగిల్ క్లీనింగ్ పనులను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా వార్డులో చేపడుతున్న పారిశుధ్య పనుల పురోగతిని పరిశీలించి,రోడ్లకు ఇరువైపులా పేరుకుపోయిన పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.మురుగు పేరుకుపోకుండా,దోమల వ్యాప్తిని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి తెలిపారు.పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను నిరంతరం కొనసాగించాలని ఆదేశించారు.పట్టణంలో పరిశుభ్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని,ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ మున్సిపాలిటీకి సహకరించాలని చైర్‌పర్సన్ కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ తిరుపతి,మున్సిపల్ బాధ్యుడు వెంకట్‌లాల్,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## యంత్రాల భద్రతతోనే ఉత్పత్తి లక్ష్యాల సాధన..

జీఎం రాధాకృష్ణ

ఏరియా వర్క్‌షాప్‌లో ఘనంగా ఆయుధపూజ



**మందమరి, అక్టోబర్19 (సూర్యరేఖ)** దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని మందమరి ఏరియా సెంట్రల్ వర్క్‌షాప్‌లో సోమవారం ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు.ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని వర్క్‌షాప్‌లోని యంత్రాలు,పరికరాలు,పనిముట్లకు పూజలు చేశారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ...పారిశ్రామిక రంగంలో యంత్రాలు, పనిముట్లు కార్మికుల జీవనోపాధికి,సంస్థ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు.వాటిని దైవసమానంగా భావించి పూజించడం మన సంప్రదాయమన్నారు. కార్మికులు విధి నిర్వహణలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని,యంత్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రమాదాలకు తావులేకుండా పనిచేయాలని సూచించారు.భద్రతతో కూడిన ఉత్పత్తి ద్వారా సంస్థ లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. దసరా పండుగ ఉద్యోగులు,కార్మికుల కుటుంబాల్లో సుఖసంతోషాలు నింపాలని,సింగరేణి సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం జి.ఎల్.ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సాలేంద్ర సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ ఈఅండ్ఎం బాలాజీ భగవతి,వర్క్‌షాప్ ఇన్‌చార్జి డీవైజీఎం నరేష్,ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ సుదర్శన్, సదానందం,వర్క్‌షాప్ ఇంజనీర్లు శ్రీనివాస్, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి శర్మతో పాటు అధికారులు,కార్మిక సంఘాల నాయకులు,వివిధ విభాగాల ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

# మైలార్‌దేవ్‌పల్లిలో ఘనంగా శ్రీజీన్ మాత ఏడో వార్షికోత్సవ నిశాన్ శోభాయాత్ర..





భక్తిశ్రద్ధలతో చంద్రాయణగుట్ట జీన్ మాత ఆలయానికి పాదయాత్ర..
ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి:
కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు
ఎస్.వెంకటేష్

**రాజేంద్రనగర్,అక్టోబర్19(సూర్యరేఖ)** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో శ్రీ జీన్ మాత ఏడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిశాన్ శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు.'జీన్ మై కేలాడ్లే,హైదరాబాద్' ఆధ్వర్యంలో జరిగిన ఈ పవిత్ర యాత్రలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారి నామస్మరణతో పాదయాత్ర సాగించారు.దుర్గానగర్‌లోని కిషోర్ సింగర్ నివాసం వద్ద నుంచి దీపం,గుర్రపు బగ్గీతో ప్రారంభమైన శోభాయాత్ర భక్తుల జయజయధ్వానాలు,మంగళ వాయిద్యాలు,భక్తి గీతాల నడుమ చంద్రాయణగుట్టలోని జీన్ మాత ఆలయం వరకు కొనసాగింది.ప్రసిద్ధ భజన్ గాయకులు కిషోర్ తోష్నివాల్,అంశుల్ కొఠారి ఆలపించిన భక్తి గీతాలు భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తాయి.యాత్ర సాగిన మార్గమంతా భక్తులు అమ్మవారిని స్మరిస్తూ భక్తిభావాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై శోభాయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సత్సంప్రదాయాలను, భక్తిభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు.భిన్న వర్గాల ప్రజలు ఒకచోట చేరి భక్తిశ్రద్ధలతో ఉత్సవాల్లో పాల్గొనడం సామాజిక ఐక్యతకు దోహదపడుతుందని పేర్కొన్నారు. జీన్ మాత దివ్య కృపతో డివిజన్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి జగదీష్,రాము యాదవ్,నరేష్ అగర్వాల్,చికెన్ రాజు, రామస్వామి,జగదీష్ అగర్వాల్,మల్లేష్ నేత,శ్యామ్ సుందర్‌తో పాటు స్థానిక భక్తులు,యువకులు,మహిళలు పెద్దఎత్తున పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు.

## లింగంపల్లి సగర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు..




**శేరిలింగంపల్లి,అక్టోబర్19(సూర్యరేఖ)** లింగంపల్లి సగర సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను మహిళల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని,రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి,సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలందరూ ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో సగర సంఘం సభ్యులు,మహిళలు కీలక పాత్ర పోషించారు.అందరి సహకారంతో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో ఎం.ఈశ్వర్ సాగర్ లింగంపల్లి సగర సంఘం గౌరవ అధ్యక్షులు ఎం.వెంకటేష్ సాగర్, ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రశేఖర్ సాగర్,కోశాధికారి వై.భీమయ్యసాగర్ తదితరులు పాల్గొన్నారు. మహిళల ఐక్యతకు,తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు బతుకమ్మ వేడుకలు ప్రతీకగా నిలిచాయని నిర్వాహకులు తెలిపారు. వేడుకల్లో పాల్గొన్న మహిళలందరికీ వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సద్దుల బతుకమ్మకు పతికుంట వద్ద పోటెత్తిన మహిళలు..

వేలాదిగా తరలివచ్చి బతుకమ్మల నిమజ్జనం..
వై.శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు..



**రాజేంద్రనగర్,అక్టోబర్19 (సూర్యరేఖ)** సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా రాజేంద్రనగర్‌లోని పతికుంట వద్ద మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు. చుట్టుపక్కల గ్రామాలు,వివిధ బస్తీల నుంచి వేలాదిగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో వేడుకలు నిర్వహించి నిమజ్జనానికి చేరుకున్నారు.సాయంత్రం 6గంటల నుంచి ప్రారంభమైన బతుకమ్మల సందడి అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా కొనసాగింది.రాత్రి 2గంటల వరకు మహిళలు బతుకమ్మలను ఆడుతూ,పాటలు పాడుతూ భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. పతికుంట వద్దకు భారీ సంఖ్యలో మహిళలు తరలిరావడంతో పండుగ వాతావరణం నెలకొంది. బతుకమ్మ నిమజ్జనానికి వచ్చే మహిళలకు అవసరమైన ఏర్పాట్లను బీజేపీ గోషామహల్,గోల్కొండ ఇన్‌చార్జి వై.శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యక్రమం సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేపట్టారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు భక్తిశ్రద్ధలతో,ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుంజ బాబురావు,బందరు బాలకృష్ణ,అరుణ్,ఇ.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి నల్ల కలెక్షన్ కోసం పనులు ప్రారంభించిన సర్పంచ్ నల్లోల్ల రమేష్.



**అందోల్ ప్రతినిధి,అక్టోబర్19(సూర్యరేఖ)** అందోల్ మండలం నాదలాపూర్ గ్రామంలో గ్రామ ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న సర్పంచ్ ఇంటింటికి నల్ల కలెక్షన్ ఏర్పాటు చేయడానికి పనులు ప్రారంభించాడు.అది తెలుసుకున్న గ్రామ ప్రజలు సర్పంచ్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

## సూర్యవంశీ సంత్ రవిదాస్ మోచి సమాజ్ సేవా సంఘం ఆధ్వర్యంలో వైభవంగా దుర్గాభవాని పూజ..

పాల్గొన్న మిత్ర కృష్ణ



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్19 (సూర్యరేఖ)** జియాగూడ సంజయ్ నగర్ లోని సూర్యవంశీ సంత్ రవిదాస్ మోచి సమాజ్ సేవా సంఘం ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు సంఘం ప్రధాన ప్యాట్రన్ ఎం.కాంతిలాల్ చౌదరి పర్యవేక్షణలో అత్యంత వైభవంగా,భక్తిశ్రద్ధలతో కొనసాగుతు న్నాయి.ఈ వేడుకల్లో భాగంగా మండపంలో కొలువు దీరిన దుర్గామాత పూజాకార్యక్రమాలల్లో ముఖ్యఅతిథిగా మిత్ర అసోసియేట్స్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్ ఆయిందాలకృష్ణ (మిత్రకృష్ణ)పాల్గొన్నారు.ఈ సందర్భముగా ఆలయ కమిటీ సభ్యులు మిత్రకృష్ణను ఆలయ మర్యాదలతో ఆహ్వానించి శాలువాలతో సత్కరించి,వారి చేతుల మీదుగా అమ్మవారికి పూజలు నిర్వహించి.తీర్థ ప్రసాదాలను అందజేశారు.అమ్మవారి ఆశీస్సులతో నిర్వహించిన ఈ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో,అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మమ్మల్ని ముఖ్య అతిథులుగా ఆహ్వానించి గౌరవించిన నిర్వాహకులకు మిత్రకృష్ణ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మిత్రకృష్ణ మాట్లాడుతూ...జగన్మాత అయిన దుర్గాదేవి కృపాకటాక్షాలతో తెలంగాణ ప్రజలందరి జీవితాల్లో ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలు,సిరిసంపదలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు మిత్ర కృష్ణ తెలిపారు.నవరాత్రి ఉత్సవాల వేళ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడం సంతోషకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సలహాదారులు మనోహర్ వినాయకర్,అధ్యక్షుడు మనోహర్ లాల్ పూర్వయ్,ఉపాధ్యక్షుడు వినోద్ దయాళ్,ప్రధాన కార్యదర్శి ఉమేష్ మహేశ్కర్,జాయింట్ సెక్రటరీ ముఖేష్ మహోర్ తుల్జేష్ దేవాన్స్,కోశాధికారి గణేష్ దేవికర్,ఉప కోశాధికారి సి.తుల్జేష్,ఆర్గనైజర్ సెక్రటరీ రాజేష్,రవి,సురేష్ వినయ్కర్,సంజు పర్వేర్,కార్యనిర్వాహక సభ్యులు మనోహర్ దేవికర్,తుల్జేష్,కుందన్ లాల్ దేవాన్స్,రాజేష్ మహోర్,మనోజ్ కుమార్ కురిల్,వినోద్ నాగర్కర్,సుభాష్ జోహరి,అజయ్ శర్వణ్ దేవికర్,శరద్ కుమార్ రవి,దినేష్ పరదేశి,ఓంచంద్ ఉపకరే,సంతోష్ తదితర కమిటీ సభ్యులు అమ్మవారి సేవలో పాల్గొని తరించారు.

## బాపూనగర్ లో ఘనంగా ముగ్గుల పోటీలు..



**అమీర్ పేట,అక్టోబరు19(సూర్యరేఖ)** దేవీశరన్నవరాత్రుల్లో భాగంగా అమీర్ పేట డివిజనులోని బాపూనగర్ లో ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి.నవరాత్రుల్లో చివరి రోజైన సోమవారం సేవా భయా సేవా సంఘ్,బాపూనగర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలను జరిపారు.మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అందమైన ముగ్గులను వేశారు. కార్యక్రమానికి ముఖ్యఆహ్వానితులుగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ,రైతు,వ్యవసాయ కమిషన్ సభ్యుడు రాములు నాయక్ మాట్లాడుతూ...భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నవరాత్రి ఉత్సవాలను జరుపుతున్న సేవా భయా సేవా సంఘ్ సభ్యులను అభినందించారు.అమ్మవారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బాపూనగర్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలు నాయక్,నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు పి.చరణ్ సింగ్,రాకేష్ జాదవ్,కునాల్ రాథోడ్,మదన్ సింగ్,హరిజాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ దసరా (విజయదశమి) పండగ శుభాకాంక్షలు.

కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త శ్రీశైలం



**అందోల్ ప్రతినిధి,అక్టోబర్19 (సూర్యరేఖ)** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి (దసరా)పండగను పురస్కరించుకుని ప్రజలందరికీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త శ్రీశైలం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.నవరాత్రుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో దుర్గామాతను పూజించి,పదో రోజున విజయదశమిని వైభవంగా జరుపుకోవడం మన సంస్కృతిలో ఒక గొప్ప సాంప్రదాయం.ఈ పండగ సమాజంలో సంతోషాన్ని,సోదరభావాన్ని పెంపొందిస్తుంది.ఈ విజయదశమి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, దుర్గమ్మ ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు మరియు విజయాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## భక్తి,సంప్రదాయాలకు విజయదశమి ప్రతీక..

నూకల అభినవ్‌రెడ్డికి ముందస్తు దసరా శుభాకాంక్షలు..
శమిపూజకు ఆహ్వానించిన రామాలయ కమిటీ సభ్యులు..




**మరిపెడ,అక్టోబర్19 (సూర్యరేఖ)** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని రామాలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ జిల్లా నాయకుడు నూకల అభినవ్‌రెడ్డిని మరిపెడ మండలం పురుషోత్తమయాగూడెం గ్రామంలోని స్వగృహంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు ముందస్తు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆలయంలో మంగళవారంరామాలయం బంగ్లాలో నిర్వహించనున్న శమిపూజ కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పండుగ ప్రాముఖ్యతను,ఆలయంలో నిర్వహించనున్న శమి పూజ విశేషాలను వివరించారు.విజయదశమి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, ఆలయాల్లో నిర్వహించే ప్రత్యేక పూజల్లో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు,మాజీ ఉపసర్పంచ్ గంట్ల రంగారెడ్డి,కోశాధికారి ఉల్లి శ్రీనివాసరావు,బూరుగు దిలీప్ కుమార్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి తండాలో క్రికెట్ సందడి..యువతలో క్రీడా ఉత్సాహం.!

**దసరా వేళ టోర్నమెంట్ నిర్వహణ..విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచ్ నెహ్రూనాయక్**



**నారాయణఖేడ్,అక్టోబర్19(సూర్యరేఖ)** దసరా పండుగ సందర్భంగా తుర్కపల్లి తండాలో క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగాయి తండా సర్పంచ్,గిరిజన సర్పంచ్‌ల ఫోరం నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షుడు నెహ్రూనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ ఆటతీరును ప్రదర్శించారు.పండుగ సెలవులను క్రీడా పోటీలతో ఆనందంగా గడిపారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన బానోత్ చంటి జట్టు ప్రథమ బహుమతిని గెలుచుకోగా,వాడిత్య మహేష్ జట్టు ద్వితీయ బహుమతిని సాధించింది.అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నెహ్రూనాయక్ మాట్లాడుతూ...యువత చదువుతో పాటు క్రీడలకూ సమయం కేటాయించాలని సూచించారు.క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, పట్టుదల,క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే మనస్తత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.గ్రామీణ యువతలో ఉన్న ప్రతిభకు తగిన ప్రోత్సాహం లభిస్తే వారు ఉన్నత స్థాయికి ఎదగగలరని అన్నారు.యువత క్రికెట్‌తో పాటు కోకో వంటి సంప్రదాయ క్రీడల్లోనూ పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు.తండాలో క్రీడా కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పరశురామ్,వార్డు సభ్యులు,తండాకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు,యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామాలయం వద్ద కనువిందు చేసిన భరతనాట్యం..

**శ్రీదుర్గాభవాని ఉత్సవ కమిటీ సౌజన్యంతో కళానిలయం అకాడమీ వనం కవిత ఆధ్వర్యంలో....**




**శివ్వంపేట,అక్టోబర్19(సూర్యరేఖ)** శివ్వంపేట మండల కేంద్రంలోని శ్రీరామాలయం వద్ద శ్రీదుర్గాభవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన భరతనాట్యం ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే శాస్త్రీయ నృత్య ప్రదర్శనతో కళాకారులు ఆహూతులను మంత్రముగ్ధులను చేశారు.నృత్యంలో కళాకారులు ప్రదర్శించిన అద్భుతమైన అభినయం,హావభావాలు, లయబద్ధమైన కదలికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ప్రతి నృత్య భంగిమ ప్రేక్షకులను ఆకట్టుకోగా, ప్రదర్శన ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది.దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక శోభను మరింత పెంచింది.భారతీయ శాస్త్రీయ కళలను ప్రోత్సహిస్తూ, యువతకు మన సంస్కృతి,సంప్రదాయాల గొప్పతనాన్ని పరిచయం చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.కార్యక్రమాన్ని వీక్షించిన భక్తులు,స్థానికులు కళాకారుల నృత్య ఆసక్తిగా తిలకించి అభినందించారు.ఈ కార్యక్రమంలో శ్రీదుర్గాభవాని ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## దామరగిద్దలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతాం దశలవారీగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి: సర్పంచ్ కన్ని రెడ్డి**



**దామరగిద్ద,అక్టోబర్ 19 (సూర్యరేఖ):** దామరగిద్ద గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని గ్రామ సర్పంచ్ కన్ని రెడ్డి అన్నారు.గ్రామంలోని కాలేజీ గేట్ నుంచి సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని తెలిపారు.దామరగిద్ద మండల పీఏసీఎస్ చైర్మన్ పుట్టి ఇద్దప్ప మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు.గ్రామాల్లో సీసీ రోడ్లు,భూగర్భ మురుగునీటి కాలువలు,వీధి దీపాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.ప్రజలకు మెరుగైన రహదారులు,పరిశుభ్రమైన పరిసరాలు,అవసరమైన మౌలిక సదుపాయా లు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనందు,తండా సర్పంచ్ శరణ్ నాయక్, శనప్ప, కాజా,వెంకట్ రెడ్డి,పిడుగు అంజప్ప,అశోక్ గౌడ్,నర్సింహా,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి తండాలో క్రికెట్ సందడి..యువతలో క్రీడా ఉత్సాహం.

**దసరా వేళ టోర్నమెంట్ నిర్వహణ..విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచ్ నెహ్రూనాయక్**

**నారాయణఖేడ్,అక్టోబర్19(సూర్యరేఖ)** దసరా పండుగ సందర్భంగా తుర్కపల్లి తండాలో క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగాయి తండా సర్పంచ్,గిరిజన సర్పంచ్‌ల ఫోరం నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షుడు నెహ్రూనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ ఆటతీరును ప్రదర్శించారు.పండుగ సెలవులను క్రీడా పోటీలతో ఆనందంగా గడిపారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన బానోత్ చంటి జట్టు ప్రథమ బహుమతిని గెలుచుకోగా,వాడిత్య మహేష్ జట్టు ద్వితీయ బహుమతిని సాధించింది.అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నెహ్రూనాయక్ మాట్లాడుతూ...యువత చదువుతో పాటు క్రీడలకూ సమయం కేటాయించాలని సూచించారు.క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, పట్టుదల,క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే మనస్తత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.గ్రామీణ యువతలో ఉన్న ప్రతిభకు తగిన ప్రోత్సాహం లభిస్తే వారు ఉన్నత స్థాయికి ఎదగగలరని అన్నారు.యువత క్రికెట్‌తో పాటు కోకో వంటి సంప్రదాయ క్రీడల్లోనూ పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు.తండాలో క్రీడా కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పరశు రామ్,వార్డు సభ్యులు,తండాకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు,యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

**బాపంపల్లిలో బతుకమ్మ సంబరాలు ..**

**దామరగిద్ద,అక్టోబర్19(సూర్యరేఖ)**

దామరగిద్ద మండలంలోని బాపంపల్లి గ్రామ సర్పంచ్ మాజీ ఏంపిటిసి శేఖర్,నారాయణపేట జిల్లా తెలంగాణ రక్షణ సేవ అధ్యక్షులు అసెంబ్లీ ఇంచార్జ్ గవినోల శ్రీనివాస్,ల ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ ఉత్సావాలు అంగరంగ వైభవంగా ఉత్సాహాలు నిర్వహించడం అలాగే మహిళామణులకు



జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ బతుకమ్మ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్బంగా వారు మాట్లాడుతూ...మహిళామణులకు బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రకృతిలో లభించే వివిధ రకాల పువ్వులతో బతుకమ్మను పేర్చి,ఆడుతూ పడుతూ జరుపుకునే ఈ పండుగ మన పూర్వికుల పకృతి పకృతి ప్రేమను, పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను చాటిచెబుతుందని అన్నారు.బతుకమ్మ పండుగ మహిళల మధ్య ఐక్యతను,ఆప్యాయతను పెంపొదించడంతో పాటు కుటుంబాలో ఆనందాన్ని సమాజంలో సోదరభవాన్ని నింపుతుందని తెలిపారు తరతరలుగా వస్తున్న తెలంగాణ సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి భాద్యత అని పేర్కొన్నారు.అలాగే నవరాత్రులు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి శేఖర్,పల్లె బండ నర్సిములు,కుర్మయ్య శాలువాలతో సత్కరించడం జరిగింది.

## వాలీబాల్‌లో సత్తా చాటిన క్రీడాకారులు..

**రాష్ట్రస్థాయికి ఎంపిక**




**బెల్లంపల్లి,అక్టోబర్19(సూర్యరేఖ)** బెల్లంపల్లి మండలంలోని తాళ్లగురజాల క్రీడా మైదానంలో సోమవారం ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అండర్-17 బాలబాలికల వాలీబాల్ జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు.గ్రామీణ ప్రాంతాల్లోని యువ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించడమే ఈ ఎంపిక పోటీల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా తాళ్లగురజాల సర్పంచ్ రాములు,ఎస్సై ప్రశాంత్, క్రీడాకారులు రవికుమార్, వెంకటేశ్వర్లు హాజరై పోటీలను ప్రారంభించారు .క్రీడాకారులను ప్రోత్సహిస్తూ,క్రీడల్లో రాణించేందుకు క్రమశిక్షణ, పట్టుదల,నిరంతర సాధన ఎంతో అవసరమని పేర్కొన్నారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన బాలబాలికలను రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక చేసినట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి హనుమంత్ రెడ్డి తెలిపారు.క్రీడాకారులు రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ ఎంపిక పోటీలతో యువ క్రీడాకారుల్లో ఉత్సాహం నెలకొంది.

## బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు..



**శివంపేట,అక్టోబర్19 (సూర్యరేఖ)** శివంపేట మండలంలోనిగుండ్లపల్లి గ్రామంలో దుర్గామాతను దర్శనం చేసుకొని బతుకమ్మ సంబరాల్లో ఆవుల రాజిరెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ పెంజర్ల మమత నర్సింలు మాట్లాడుతూ...తెలంగాణలో ప్రతిష్ఠాత్మంగా జరుపుకునే బతుకమ్మ కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రముఖులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శివంపేట పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి,శివంపేట మాజీ సర్పంచ్ నవీన్ గుప్తా,గుండ్ల పల్లి గ్రామ సర్పంచ్ పెంజర్ల మమత నర్సింహ యాదవ్,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ పెంజర్ల శ్రీనివాస్ యాదవ్, లింగంపల్లి శివయ్య, తాటి కిష్టయ్య, బజార్ శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ మస్కూరు సత్యనారాయణ వార్డ్ మెంబర్స్ ఉప్పునూతల సత్యనారాయణ గౌడ్,దత్తాత్రేయగౌడ్,సదానందం, మస్కూరి సంతోష,ఇందూరి మంజుల,గ్రామ పెద్దలు తాళ్లకృష్ణ గౌడ్,బజారి మల్లారెడ్డి,ఎలుకంటి వినోద్,బజారి లక్ష్మారెడ్డి, తిరుపతిరెడ్డి,విభూతి రాజు,గడ్డం సతీష్, బోలా పాపయ్య,బజారి కిష్టారెడ్డి మరియు గ్రామ పెద్దలు యువత గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## నీటి బొట్టు..భవిష్యత్తుకు భరోసా

**నీటిని వృథా చేయొద్దు..పొదుపుగా వాడండి**

**ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశం..**

**భూగర్భ జలాల సంరక్షణ అందరి బాధ్యత..**

**బుర్కితండా సర్పంచ్ అజ్మీరా జ్యోతి వీరన్న**



**మరిపెడ,అక్టోబర్19(సూర్యరేఖ)** నీరు అమూల్యమైన సహజ వనరని,ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని,ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉండటంతో పాటు భూగర్భ జలమట్టాలు పడిపోతున్న నేపథ్యంలో నీటి సంరక్షణపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని బుర్కితండా సర్పంచ్ అజ్మీరా జ్యోతి వీరన్న అన్నారు.ఈ సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ...రోజువారీ అవసరాల్లో నీటిని వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.పళ్లు తోముకునేటప్పుడు కుళాయిలను మూసివేయాలని,షవర్‌కు బదులుగా బకెట్‌తో స్నానం చేయాలని సూచించారు.ఇళ్లలో కుళాయిలు,పైపుల లీకేజీలను వెంటనే అరికట్టాలని,పాత్రలు,బట్టలు ఉతికేటప్పుడు అవసరమైనంత నీటినే వినియోగించాలని ఆమె కోరారు.వ్యవసాయ రంగంలోనూ నీటి పొదుపునకు ప్రాధాన్యత ఇవ్వాలని,డ్రిప్,స్ప్రింక్లర్ వంటి ఆధునిక సాగునీటి పద్ధతులను అవలంబించాలని సూచించారు.నీటి వనరులను కాపాడుకోవడంతో పాటు వర్షపు నీటిని ఒడిసిపట్టే చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని,నీటిని పొదుపు చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు నీటి కొరత లేకుండా చూడవచ్చని సర్పంచ్ అజ్మీరా జ్యోతి వీరన్న పేర్కొన్నారు.

## పోతిరెడ్డిపల్లిలో నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఒగ్గు సాయికిరణ్ యాదవ్

**దుర్గాభవాని,జయదుర్గాదేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నేరడిగుంట సర్పంచ్‌కు ఆలయ కమిటీ సభ్యుల ఘన సన్మానం**



**అందోల్ ప్రతినిధి,అక్టోబర్19 (సూర్యరేఖ):** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అందోల్ మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాభవాని అమ్మవారి పూజా కార్యక్రమంలో నేరడిగుంట బీఆర్ఎస్ సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ యాదవ్ పాల్గొన్నారు.పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి లక్ష్మణ్ ఆహ్వానం మేరకు ఉత్సవాలకు హాజరైన ఆయన దుర్గాభవాని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.అనంతరం గ్రామంలోని శ్రీ జయదుర్గాదేవి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నేరడిగుంట సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు.దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు గ్రామ ప్రజల మధ్య ఐక్యత,సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో అమ్మవారి మండపాలను సందర్శించిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**అమ్మవారికి ప్రత్యేక పూజలు..భక్తులతో కలిసి నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి**

**ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు**



**రాజేంద్రనగర్,అక్టోబర్19(సూర్యరేఖ)** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల్లో భక్తులు ఏర్పాటు చేసిన మండపాలను సందర్శిస్తూ అక్కడి నిర్వాహకులతో మాట్లాడారు.ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.దేవీ నవరాత్రులు ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు ఐక్యత,సోదరభావాన్ని చాటుతాయని పేర్కొన్నారు.పండుగలు ప్రజలందరినీ ఒకచోట చేర్చి పరస్పర స్నేహభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ,అమ్మవారి కృపాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ఉండాలని కోరుకున్నారు.ప్రజలందరూ పండుగను ఆనందోత్సాహాలతో,సుఖశాంతులతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కార్తీక్ రెడ్డితో పాటు బిఆర్ఎస్ పార్టీ కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్,నియోజకవర్గం సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి,గుమ్మడి కుమార్,రాముయాదవ్, మైసి రెడ్డి,అక్కెం రఘు,రాజేష్ యాదవ్,. కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్** రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకలుగా నిలిచే బతుకమ్మ, విజయదశమి (దసరా) పండుగలను పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతిలో సహజంగా లభించే వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, మహిళలు, యువతులు, బాలికలు తొమ్మిది రోజుల పాటు సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించుకోవడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, సామూహిక ఐక్యతను చాటిచెప్పే బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. విజయదశమి పర్వదినం జిల్లా ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతిసౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు నింపాలని ఆకాంక్షించారు. దసరా పండుగ ప్రతి ఒక్కరిలో నూతనోత్సాహాన్ని నింపడంతో పాటు మరిన్ని విజయాలు సాధించేందుకు దోహదపడాలని కలెక్టర్ ఆకాంక్షించారు.జిల్లా ప్రజలందరూ బతుకమ్మ, విజయదశమి పండుగలను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఈ సందర్భంగా సూచించారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి ---- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లా

ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలనీ అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మెదక్ కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల నుంచి పిర్యాదులను స్వీకరించారు.మొత్తం( సాధారణ )16 దరఖాస్తులు వచ్చాయి.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య, ఏ,వో యూనస్,జిల్లా అధికారులు పాల్గొన్నారు

## తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ. మంత్రి శ్రీధర్ బాబు.

**కమాన్ పూర్,** తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ వేడుకలు అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం రాత్రి కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాల, కిష్టం పల్లె, గుండారం, రాజేంద్రనగర్ గ్రామాల్లో సభ్యుల బతుకమ్మ వేడుకల్లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయ పండుగ సద్దుల బతుకమ్మ వేడుకల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఆదివారం రాత్రి కమాన్ పూర్ మండల కేంద్రంలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళలు అందంగా పేర్చిన బతుకమ్మల మధ్య మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఆడబిడ్డలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ఆడబిడ్డల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి, బతుకమ్మలకు హారతి ఇచ్చారు. మహిళలు ఆటపాటలతో సంబరంగా వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, సర్పంచులు రంగు సత్యనారాయణ గౌడ్, జంగిలి పోచాలు, ఉపసర్పంచులు రఫీ సోహెల్, అంబిరి రాజేందర్, ఇనగంటి రామారావు అంబిరి శ్రీనివాస్ సుతారి రాజేందర్ పూల నర్సాగౌడ్, కమ్మ గోన చౌదరి గౌడ్, నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బతుకమ్మలో మంత్రి శ్రీధర్ బాబు ఫోటో

**కమాన్ పూర్** కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్కు చెందిన యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఆయన సతీమణి సద్దుల బతుకమ్మ సందర్భంగా పేర్చిన బతుకమ్మలో తమ అభిమాన నాయకుడు శ్రీధర్ బాబు యొక్క ఫోటో పెట్టి తన అభిమానాన్ని చాటుకున్నారు.యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు మంత్రి వర్యులు శ్రీధర్ బాబు ముఖ్య అనుచరుడు జెమినీ గౌడ్ కుటుంబ సభ్యులు ఆదర్శనగర్ ప్రజలు వినూత్న రీతిలో శ్రీధర్ బాబు చిత్రపటాన్ని బతుకమ్మలో ప్రదర్శించి తమ అభిమానాన్ని చాటారు.రాబోయే రోజుల్లో ప్రజలకి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని,వారు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆదర్శ నగర్ దుర్గామాత మండపంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేస్తా

**జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కుమార్ గౌడ్**

**కమాన్ పూర్ (పాలకుర్తి) :** కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే తమ ప్రథమ ధ్యేయమని పాలకుర్తి మండలం రానాపూర్ గ్రామ దికి చెందిన బాలగోని కుమార్ గౌడ్ అన్నారు.

## లక్ష్మీగూడ టెలిఫోన్ కాలనీలో శ్రీ కర్ణి మాత పూజలు..

**అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి పూజా కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు..**



**రాజేంద్రనగర్,అక్టోబర్ 19 (సూర్యరేఖ)** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ టెలిఫోన్ కాలనీలో శ్రీకర్ణి మాత అమ్మవారి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ పెద్దలు,స్థానిక భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.శ్రీకర్ణి మాత అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షించారు.ప్రాంతంలో ప్రజల మధ్య ఐక్యత,సోదరభావం మరింత బలపడాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ టీడీపీ సీనియర్ నాయకుడు యు.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు..

**అమ్మవారి మండపాల్లో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ప్రత్యేక పూజలు**

**మైలార్‌దేవ్‌పల్లి ఓల్డ్ విలేజ్‌లో శివపార్వతుల కల్యాణ సేవలో పాల్గొన్న బీఆర్ఎస్ ఇన్‌చార్జి**



**రాజేంద్రనగర్,అక్టోబర్ 19 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక శోభతో వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శ్రీదుర్గామాత పూజా మండపాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని,అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ప్రార్థించారు.మండపాల వద్దకు చేరుకున్న కార్తీక్ రెడ్డికి నిర్వాహకులు,అర్చకులు ఘనస్వాగతం పలికి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు.అనంతరం మైలార్‌దేవ్‌పల్లి ఓల్డ్ విలేజ్‌లో ఘనంగా నిర్వహించిన శివపార్వతుల కల్యాణ సేవలో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.కల్యాణ మహోత్సవంలో స్వామివారిని,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శివపార్వతుల దివ్య మంగళ స్వరూపాలను దర్శించుకుని ప్రజలందరికీ శుభాలు కలగాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్,పార్టీ ముఖ్య నాయకులు,దేవాలయ కమిటీ సభ్యులు అక్కెం కృష్ణ,రాము గౌడ్,గుమ్మడి కుమార్,రాము యాదవ్,మైసి రెడ్డి,అక్కెం రఘు,రాజేష్‌యాదవ్,రావుల భాస్కర్,శ్యామ్,రమేష్, చింటూ,భాస్కర్,మల్లి, సునీల్,మల్లేష్, సింహాద్రి,సంతు,బలరాజ్,అశోక్ కుమార్,నరేష్,రిషి తదితరులు,కార్యకర్తలు,స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదర్‌గూడ డివిజన్ ప్రజలకు సామ ఇంద్రపాల్ రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు

**ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలి**



**రాజేంద్రనగర్,అక్టోబర్19(సూర్యరేఖ):** విజయదశమి పండుగను పురస్కరించుకుని హైదర్‌గూడ డివిజన్ ,అత్తాపూర్ సర్కిల్ ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ హైదర్‌గూడ డివిజన్ అధ్యక్షుడు సామ ఇంద్రపాల్ రెడ్డి హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు,ఆరోగ్యం, శాంతి,సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.డివిజన్ పరిధిలోని ప్రజలందరూ ఐక్యతతో,సోదరభావంతో, పరస్పర గౌరవంతో పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు.ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని,ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ప్రజల సహకారంతో హైదర్‌గూడ డివిజన్ అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ మరోసారి హైదర్‌గూడ డివిజన్,అత్తాపూర్ సర్కిల్ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బ్రాహ్మణపల్లి గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ సుదర్శన్ భట్టాచార్య

**చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి**

**ప్రజలందరూ ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలతో వర్ధిల్లాలి**



**అందోల్ ప్రతినిధి,అక్టోబర్ 19 (సూర్యరేఖ):** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని బ్రాహ్మణపల్లి గ్రామ ప్రజలకు గ్రామ సర్పంచ్,పరాశర వైదేహి జ్యోతిష పండితులు సుదర్శన్ భట్టాచార్య హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు.నవరాత్రుల పాటు దుర్గామాతను భక్తిశ్రద్ధలతో పూజించి పదో రోజున విజయదశమిని వైభవంగా జరుపుకోవడం మన సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.విజయదశమి పండుగ ప్రజల జీవితాల్లో సంతోషాన్ని నింపడంతో పాటు సమాజంలో ఐక్యత,సోదరభావం,సామరస్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు.ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని,దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,విజయాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలంతా పరస్పర ప్రేమాభిమానాలతో ,సుఖసం తోషాలతో, శాంతియుత వాతావరణంలో దసరా పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.బ్రాహ్మణపల్లి గ్రామ అభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని కోరుతూ మరోసారి గ్రామ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అందోల్ నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

**ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు వెల్లివిరియాలి**

**అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి**




అందోల్ ప్రతినిధి,అక్టోబర్ 19 (సూర్యరేఖ): విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని అందోల్ నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హృదయ పూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు.దసరా పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు నింపాలని ఆకాంక్షించారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని పేర్కొన్నారు.అందోల్ నియోజకవర్గ ప్రజలందరూ కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని,తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రజల మధ్య ఐకమత్యం,సోదరభావం మరింత బలపడాలని,ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు,అభివృద్ధి,సంతోషం నిండాలని తెలిపారు.విజయదశమి పండుగకు పురాణాల్లో విశిష్టమైన ప్రాధాన్యం ఉందని మంత్రి పేర్కొన్నారు.పాండవులు పన్నెండేళ్ల వనవాసం,ఒక ఏడాది అజ్ఞాతవాసం ముగించుకుని శమీ వృక్షం లేదా జమ్మి చెట్టుపై దాచిన ఆయుధాలను తిరిగి చేతబట్టిన రోజు విజయదశమి అని పురాణాలు చెబుతున్నాయని తెలిపారు.ఈ పర్వదినాన ఆయుధ పూజ నిర్వహించడం,జమ్మి చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేసి మనసులోని కోరికలు నెరవేరాలని ప్రార్థించడం,పాలపిట్టను దర్శించుకోవడం సంప్రదాయంగా వస్తున్నాయని వివరించారు.ప్రజలందరూ విజయదశమిని భక్తిశ్రద్ధలతో,శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరుతూ మరోసారి అందోల్ నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## జమ్మికుంటలోని జ్యువెలరీ వర్క్ షాప్‌లో భారీ అగ్ని ప్రమాదం..

**జమ్మికుంట :** జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద ఉన్న శ్రీ విజయలక్ష్మి జ్యువెలరీ వర్క్ షాప్ లో సోమవారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా వంటలు చెడరేగడంతో వర్క్ షాప్ లోని వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటనతో స్థానిక వ్యాపారస్తులలో ఆందోళన నెలకొంది. సమాచారాన్ని అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే వర్క్ షాప్ లోని ఫర్నిచర్, బంగారు ఆభరణాలు కాలిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. మంటలు వ్యాపిస్తున్న సమయంలో వర్క్ షాప్ యాజమాని, సిబ్బంది, అప్రమత్తమై కొంత జ్యువెలరీ ఫర్నిచర్ వస్తువులను బయటికి తీసుకు వచ్చినట్టుగా వారు తెలిపారు. దీనితో మరింత నష్టం జరగకుండా యాజమాన్యం సిబ్బంది అప్రమత్తుతో కొంతమేర నివారించగలిగారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు విచారణ చేపడుతున్నారు..

## ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి -- మంత్రికి ఘనంగా స్వాగతం

**కమాన్ పూర్/మంథని :** మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి, శ్రీ లలితాంబిక, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సందర్శించారు.

## రియల్ ఎస్టేట్ కీలక సంస్కరణల

# డిజిటల్ సిగ్నేచర్ పాలసీ !

**హైదరాబాద్ :** రియల్ ఎస్టేట్ రంగంలో కొనుగోలుదారుల ప్రయోజనాలను కాపాడటంతో పాటు పారదర్శకతను పెంచేందుకు దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ బోర్డులు కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టాయి. పలు రాష్ట్రాల రేరా అధికారులు క్వార్టర్లీ ప్రోగ్రెస్ రిపోర్టులు , ప్రాజెక్ట్ కంప్లీషన్ సర్టిఫికేట్ల దాఖలులో ఆర్కిటెక్ట్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ,చార్టర్డ్ అకౌంటెంట్ ల త్రిసభ్య డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్ వ్యవస్థను తప్పనిసరి చేశాయి. ఈ నూతన విధానం ద్వారా నకిలీ నివేదికలు, అసంపూర్తి సమాచారానికి చెక్ పడనుంది.ఇప్పటివరకు అనేక ప్రాజెక్టుల్లో నిర్మాణాలు ఆలస్యమైనప్పటికీ, కాగితాలపై లేదా పిడిఎఫ్ పత్రాల్లో తప్పుడు పురోగతి నివేదికలను అప్‌లోడ్ చేస్తూ బిల్డర్లు కొనుగోలుదారులను, రేరా వ్యవస్థను మభ్యపెడుతున్నారనే ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీనిని తీవ్రంగా పరిగణించిన రేరా మండళ్లు.. ఇకపై ప్రతి మూడు నెలలకొకసారి సమర్పించే పురోగతి నివేదికల్లో ముగ్గురు నిపుణుల క్లాస్-3 డిజిటల్ సంతకాలు ఉంటేనే సిస్టమ్ ఆమోదించేలా పోర్టల్స్‌ను నవీకరించాయి. దీనివల్ల ఆర్థిక లెక్కలు, భౌతిక నిర్మాణాల పురోగతి మధ్య వ్యత్యాసాలు ఉండటానికి వీల్లేకుండా పక్కాగా నమోదవుతాయి.ఈ కొత్త నిబంధనతో ప్రాజెక్టుల జాప్యానికి అడ్డుకట్ట పడటంతో పాటు రియల్ ఎస్టేట్ బిల్డర్లపై జవాబుదారీతనం గణనీయంగా పెరుగుతుంది. నిర్మాణాల పురోగతిని, ఎస్క్రో ఖాతా నిధుల వినియోగాన్ని తప్పుగా ధృవీకరిస్తే సదరు ఆర్కిటెక్ట్, ఇంజనీర్ లేదా చార్టర్డ్ అకౌంటెంట్లు కూడా చట్టపరంగా, వృత్తిపరంగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. తప్పుడు సర్టిఫికేషన్లు ఇస్తే సంబంధిత ప్రొఫెషనల్ కౌన్సిళ్లకు ఫిర్యాదు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుండటంతో నిపుణులు కూడా నిష్పక్షపాతంగా, పక్కా ఆధారాలతో నివేదికలు అందించడానికి మొగ్గుచూపుతారు.ఈ డిజిటల్ సిగ్నేచర్ విధానం వల్ల గృహ కొనుగోలుదారులకు తమ ప్రాజెక్ట్ ప్రస్తుత స్థితిపై అత్యంత ఖచ్చితమైన సమాచారం లభిస్తుంది. డెవలపర్లు కస్టమర్ల నుంచి వసూలు చేసిన నిధులను వేరే ప్రాజెక్టులకు మళ్లించకుండా అరికట్టడానికి, సమయానికి



ప్లాట్లు, ఫ్లాట్లను హ్యాండోవర్ చేయడానికి ఈ సంస్కరణ ఎంతగానో దోహదపడుతుందని ఆర్థిక, నిర్మాణ రంగ నిపుణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మొదటి జీతం చేతికి రాగానే భవిష్యత్ అవసరాల పేరుతో పొదుపు మంత్రం జపిస్తూ.. మారుమూల ప్లాట్లకు జీతంలో 60 నుంచి 70 శాతం ఈఎంఐ లుగా చెల్లించే ధోరణి గత ఇరవై ఏళ్లుగా నిరాటంకంగా సాగుతోంది.దేశంలోని ఇతర రాష్ట్రాల యువతతో పోల్చి చూస్తే.. తెలుగువారి జీవనశైలి ప్రాధాన్యతల్లో విస్పష్టమైన వ్యత్యాసం కనిపిస్తుంది. ప్రయాణాలు, పర్యాటకం, వైవిధ్యమైన ఆహార అనుభవాలు, మానసిక ఉల్లాసాన్నిచ్చే లైఫ్‌స్టైల్‌పై ఖర్చు చేయడంలో సగటు తెలుగు ఐటీ ఉద్యోగి ఎప్పుడూ ఒకటికి పదిసార్లు ఆలోచిస్తూ వెనుకడుగు వేస్తాడు. కార్యాలయానికి సమీపంలో ఉండే ఆహ్లాదకరమైన గేటెడ్ కమ్యూనిటీలో అద్దెకు ఉంటూ ప్రశాంతంగా జీవించడం కంటే.. కాస్త అసౌకర్యమైన, దూరపు ప్రాంతాల్లో తక్కువ అద్దెకు ఉండి మిగిల్చిన సొమ్ముతో మరో ఫ్లాట్ లేదా ప్లాట్ కొనాలనే ఆరాటమే ఎక్కువ.పెళ్లి సంబంధాల వేళ అబ్బాయి కెరీర్ గ్రోత్, వ్యక్తిత్వం కంటే హైదరాబాద్‌లో ఎన్ని ప్లాట్లు ఉన్నాయి? సొంత ఫ్లాట్ ఉందా? అనే పాయింట్లే ప్రామాణికంగా మారుతున్నాయి. వివాహానికి ముందు మొదలయ్యే ఈ ఆస్తి వేట.. పెళ్లయిన తర్వాత కూడా ఆగడం లేదు; ఒక ఫ్లాట్ కొంటే ఇంకో ఫ్లాట్ కొనాలని, అది అయిపోగానే విల్లా కోసం అప్పు చేయాలంటూ కుటుంబాలు, బంధువుల సర్కిల్స్ పరోక్షంగా ఒక రేసును సృష్టిస్తున్నాయి. పక్కవాడితో పోల్చుకుంటూ సమాజంలో హోదా ను నిరూపించుకోవడానికి చేస్తున్న ఈ ఆరాటం ఉద్యోగులను ఆర్థిక సంకెళ్లలో బంధించి, కనీస స్వేచ్ఛ లేకుండా చేస్తోంది.ఇలా సంపాదించిన ఆస్తులు ఎవరి కోసం, దేనికోసం అనే ఆలోచన ఉండటం లేదు. తమ ప్రైమ్ లైఫ్‌ను, ఆరోగ్యాన్ని, మానసిక ప్రశాంతతను బ్యాంకు రుణాల వడ్డీలు కట్టడానికే ధారపోస్తోంది. మున్ముందు తరాల భవిష్యత్తును భద్రపరుస్తున్నామని అనుకుంటున్నారు. సంపద అంటే కేవలం స్థిరాస్తుల లెక్కలు మాత్రమే కాదని, ఆనందంగా బతికే జీవితం, ఆరోగ్యకరమైన సంబంధాలు, అనుభవాలు కూడా అసలైన సంపదలేనని గుర్తించాల్సిన అవసరం కనిపిస్తోంది.======

# కాంగ్రెస్‌కు ప్రతిష్ఠాత్మకంగా మారిన ఎమ్మెల్సీ పోరు

**హైదరాబాద్ :** తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కసరత్తును ముమ్మరం చేసింది. అభ్యర్థుల ప్రకటన తర్వాత ఇప్పుడు ఓటర్ల నమోదు, క్షేత్రస్థాయి సమన్వయంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇందులో భాగంగా హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్, వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా 77 మంది సమన్వయకర్తలను నియమించింది. టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఈ మేరకు బాధ్యతలను అప్పగించారు.రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఇప్పటికే రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన అధిష్ఠానం.. ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర నాయకత్వానికి దిశానిర్దేశం చేసింది. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ స్థానం నుంచి సామ రామ్మోహన్ రెడ్డి, వరంగల్-ఖమ్మం-నల్గొండ స్థానం నుంచి రామరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని కాంగ్రెస్ బరిలోకి దింపుతోంది.అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేసిన కాంగ్రెస్.. ఇప్పుడు ఓటర్ల జాబితాలో అర్హులైన పట్టభద్రుల పేర్ల నమోదుపై ప్రధానంగా దృష్టి సారించింది. పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని నాయకత్వం సూచించింది.రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో ఎన్నికల సన్నద్ధతను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి 43 మందిని, వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గానికి 34 మందిని సమన్వయకర్తలుగా నియమించింది. ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో వారికి బాధ్యతలు అప్పగించగా, ఇతర ప్రాంతాల్లో ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలకు బాధ్యతలు కేటాయించారు.కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ బాధ్యతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల తిరుపతి రెడ్డికి అప్పగించడం రాజకీయంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. నియోజకవర్గాల వారీగా నేతలంతా సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పీసీసీ నాయకత్వం స్పష్టం చేసింది.మరోవైపు,



ఢిల్లీలోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, ఓటర్ల నమోదు, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలపై చర్చించారు.రెండు స్థానాల్లోనూ విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని సీఎం, పీసీసీ అధ్యక్షుడు నేతలకు సూచించినట్లు సమాచారం. ఓటర్ల నమోదు ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా, అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు అయ్యేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.ఈ ఎన్నికల్లో ఓటర్ల జాబితా కీలకంగా మారనుంది. తెలంగాణలోని రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటర్ల జాబితాను కొత్తగా సిద్ధం చేసే ప్రక్రియ కొనసాగుతోంది. అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి. ఇప్పటికే పాత జాబితాలో పేర్లు ఉన్నవారు కూడా కొత్త జాబితాలో చోటు కోసం మళ్లీ దరఖాస్తు చేయాల్సి ఉంటుంది.ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. 2026 నవంబర్ 6 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితా, డిసెంబర్ 30న తుది జాబితా ప్రకటించనున్నారు. ప్రస్తుత సభ్యుల పదవీకాలం 2027 మార్చిలో ముగియనున్న నేపథ్యంలో, వచ్చే ఏడాది మార్చిలో ద్వైవార్షిక ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. అయితే, పోలింగ్ తేదీలను ఎన్నికల సంఘం విడిగా ప్రకటించాల్సి ఉంది.అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు ఈ రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు రాజకీయంగా కీలకంగా మారాయి. అభ్యర్థుల ఎంపిక నుంచి సమన్వయకర్తల నియామకం వరకు వేగంగా అడుగులు వేస్తున్న పార్టీ.. ఇప్పుడు పట్టభద్రుల మద్దతును కూడగట్టడంపై దృష్టి సారించింది. ఓటర్ల నమోదు ప్రక్రియను ఎంత సమర్థంగా నిర్వహిస్తారు? క్షేత్రస్థాయిలో నేతలంతా ఎంత సమన్వయంతో పనిచేస్తారు? అన్న అంశాలు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

## సింగరేణి చుట్టూ రాజకీయాలు

**హైదరాబాద్ :** సింగరేణి చుట్టూ రాజకీయాలు వేడెక్కాయి. సింగరేణిని దెబ్బతీస్తున్నారంటూ అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య విమర్శల పర్వం కొనసాగుతోంది. సింగరేణిలో నెలకొన్న నష్టాలకు, ప్రస్తుత దుస్థితికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలే కారణమని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తుండగా? ప్రభుత్వ వైఫల్యాలే సింగరేణి దుస్థితికి కారణమని కేటీఆర్ విమర్శిస్తున్నారు. సుమారు 3,000 కోట్ల రూపాయల బొగ్గు దిగుమతి కుంభకోణం జరిగిందని ఆరోపించారు. అయితే సింగరేణి అంశంపై ఎలాంటి విచారణకైనా సిద్ధమని సీఎం రేవంత్ సవాల్ విసిరారు.సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి తగ్గిపోవడం, విదేశీ బొగ్గును దిగుమతి చేసుకుంటూ ఉండడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కోసం గ్రేడ్-9 బొగ్గును విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలనే ప్రతిపాదనపై సీబీఐ, ఈడీ లేదా ఐటీ విభాగాలతో స్వతంత్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. విదేశీ బొగ్గు దిగుమతుల వల్ల సుమారు 3,000 కోట్ల రూపాయల కుంభకోణం జరిగే అవకాశం ఉందని చెప్పారు. లాజిస్టిక్స్, ప్రొక్యూర్‌మెంట్ డెసిషన్స్‌లో భారీగా కమిషన్లు చేతులు మారుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు. అంతేకాకుండా, గతంలో సింగరేణి ద్వారా సరఫరా కావాల్సిన బొగ్గును క్రమంగా తగ్గించి, విదేశీ దిగుమతుల వైపు మొగ్గు చూపేలా ప్లాన్ చేసారని ఆయన మండిపడ్డారు. సింగరేణి ఉత్పత్తి 2023-24లో సుమారు 70.02 మిలియన్ టన్నుల నుంచి 2025-26 నాటికి 58 మిలియన్ టన్నులకు పడిపోయిందని, సంస్థ రావాల్సిన బకాయిలు, చెల్లింపులపై సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కేటీఆర్ ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టిగా స్పందించారు. విదేశీ బొగ్గు దిగుమతి వ్యవహారంపై ఏ దర్యాప్తు సంస్థతోనైనా విచారణ జరిపించడానికి ప్రభుత్వం సిద్ధమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే యాదాద్రి ప్లాంట్ కోసం విదేశాల నుంచి గ్రేడ్-9 బొగ్గును దిగుమతి చేసుకునేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నారని ఆయన ఆధారాలతో సహా వివరించారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల సింగరేణి సంస్థను క్రమంగా పక్కనబెట్టి, కొందరికి లబ్ధి చేకూర్చేలా వ్యవహరించారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. యాదాద్రి ప్లాంటులో విద్యుత్ ఉత్పత్తి వ్యయం ఇతర కేంద్రాలతో పోలిస్తే భారీగా పెరిగిందని, దీనివల్ల ప్రజలపై అదనపు భారం పడుతోందని ప్రభుత్వం పేర్కొంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఒప్పందాలు, అప్పట్లో ఎన్జీటీలో దాఖలైన పిటిషన్లు అన్నీ సింగరేణికి నష్టం కలిగించేలా ఉన్నాయని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారు.సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటిది. ఇటువంటి కంపెనీపై అధికార, ప్రతిపక్షాల మధ్య జరుగుతున్న ఈ రాజకీయ పోరు సంస్థ ఉనికిని, కార్మికుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోంది. బొగ్గు దిగుమతులు, ఉత్పత్తి పడిపోవడం, అంచనా వ్యయాల పెంపు వంటి అంశాలపై రెండు పార్టీలు పరస్పరం అవినీతి ఆరోపణలు

## సూపర్ ఎల్‌నినోతో ఎండలు
## 50 డిగ్రీలు దాటే అవకాశం

**హైదరాబాద్ :** తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు 50 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తెలిపారు. తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గోదావరి నీటిని నిల్వ చేసే చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అమ్మగారిపల్లి వద్ద గోదావరి ఆనకట్టను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇవాళ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోదావరి నీటిని నిల్వ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందని చెప్పారు. దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు వెల్లడించారు.వర్షాలు తగ్గి భూగర్భజలాలు పడిపోయే పరిస్థితి ఏర్పడితే వ్యవసాయంతో పాటు తాగునీటి సరఫరాపైనా ప్రభావం పడే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. నీటి కొరతను దృష్టిలో పెట్టుకుని తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు. నీటి లభ్యత తగ్గితే విద్యుత్ ఉత్పత్తిపైనా ప్రభావం పడుతుందని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని తుమ్మల సూచించారు. నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే వేసవిలో తాగునీటి కష్టాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి వివరించినట్లు చెప్పారు. గోదావరి నీటిని నిల్వ చేసే ప్రయత్నాల్లో భాగంగా దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేసే పనులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## ఖమ్మం-వరంగల్-నల్గొండ
## ఎమ్మెల్సీ స్థానానికి పింగళి భిక్షం గౌడ్

**హైదరాబాద్ :** తెలంగాణలో జరగనున్న ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి బీజేపీ తన అభ్యర్థిని దాదాపుగా ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగళి భిక్షం గౌడ్‌ను బరిలోకి దించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాల ప్రకారం, ఇటీవల పీఆర్‌టీయూ సీనియర్ నేతలు ఢిల్లీతో పాటు రాష్ట్రస్థాయిలోని బీజేపీ ముఖ్య నేతలతో చర్చలు జరిపారు. ఈ నెలాఖరులో ప్రభుత్వ సర్వీస్ నుంచి పదవీ విరమణ చేయనున్న భిక్షం గౌడ్, ఆ తర్వాత పూర్తిస్థాయి రాజకీయాల్లోకి ప్రవేశించేందుకు సిద్ధమవుతున్నారు.ఉపాధ్యాయులు, పట్టభద్రుల్లో పీఆర్‌టీయూకు ఉన్న బలమైన నెట్‌వర్క్‌ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఈ స్థానంలో గెలుపు అవకాశాలను మెరుగుపరుచుకోవాలని బీజేపీ భావిస్తోంది. భిక్షం గౌడ్‌తో పాటు మరికొందరి పేర్లను కూడా పార్టీ పరిశీలించినప్పటికీ, ఆయన వైపే అధిష్ఠానం మొగ్గుచూపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. మిగిలిన ఎమ్మెల్సీ స్థానాలకు కూడా అభ్యర్థులపై కసరత్తు చేస్తున్న బీజేపీ, త్వరలోనే అధికారికంగా పేర్లను ప్రకటించనుంది.

## ఎల్ నినో ఎఫెక్ట్.. రంగంలోకి దిగిన టీజీ ప్రభుత్వం,
## ఆరుగురు మంత్రులతో కమిటీ

**హైదరాబాద్ :** రాష్ట్రంలో నెలకొన్న కరవు, ఎల్ నినో పరిస్థితులను సమీక్షించి, నివారణ చర్యలు చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆరుగురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చైర్మన్‌గా వ్యవహరించనున్నారు.ఈ సబ్ కమిటీలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి సభ్యులుగా ఉన్నారు. ముఖ్యమంత్రి సలహాదారు కె. రామకృష్ణారావు ప్రత్యేక ఆహ్వానితుడిగా వ్యవహరించనుండగా, ప్రణాళికా శాఖ కార్యదర్శి కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా కరవు పరిస్థితులను ఈ కమిటీ నిరంతరం పర్యవేక్షిస్తుంది. సంబంధిత శాఖలకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయడంతో పాటు, తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలకు ప్రాధాన్యత ఇవ్వనుంది. అలాగే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేస్తుంది.నైరుతి రుతుపవనాల సమయంలో రాష్ట్రంలో 17 శాతం వర్షపాతం తక్కువగా నమోదు కావడంతో అనేక మండలాల్లో కరవు ఛాయలు అలుముకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం కరవు నివారణ చర్యలపై దృష్టి సారించి, ఈ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది.

## ఆర్టీసీలో గెలిచినా దక్కని గుర్తింపు..
## సర్టిఫికెట్ కోసం జేఏసీ డిమాండ్

**హైదరాబాద్ :** టీజీఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన తమకు ధ్రువీకరణ పత్రం (విక్టరీ సర్టిఫికెట్) అందజేయడంలో కార్మిక శాఖ జాప్యం చేస్తోందని టీజీఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆరోపించింది. ఎన్నికల్లో గెలుపొందిన తమకు వెంటనే సర్టిఫికెట్ జారీ చేయాలని డిమాండ్ చేస్తూ జేఏసీ నేతలు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఇటీవల జరిగిన ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ), తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ), నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ)లతో కూడిన జేఏసీ కూటమి ఘన విజయం సాధించింది. అయితే, ఎన్నికల ఫలితాలు వెలువడి అనేక రోజులు గడుస్తున్నా కార్మిక శాఖ అధికారులు ధ్రువీకరణ పత్రం ఇవ్వకుండా అనవసరంగా ఆలస్యం చేస్తున్నారని జేఏసీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచే కార్మిక శాఖ అధికారులు తమకు అడ్డంకులు సృష్టిస్తున్నారని జేఏసీ నేతలు తమ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయంలో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి వెంటనే జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని జేఏసీ విజ్ఞప్తి చేసింది. కార్మిక శాఖ అధికారులు ఉద్దేశపూర్వకంగానే తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వారి వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని నేతలు స్పష్టం చేశారు.

## కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిదిలో
## హైకోర్టు జడ్జి పూజలు

**చొప్పదండి :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయ స్వామిని సోమవారం దర్శించుకొని స్వామి వారి. న్నిదిలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి ఈ.వి. వేణుగోపాల్ కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు న్యాయమూర్తి ఈ.వి. వేణుగోపాల్ కుటుంబ సభ్యులకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తి కుటుంబ సభ్యులు శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో ఆశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు మరియు శేషవస్త్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ పరిశీలకులు లక్ష్మా రెడ్డి,ఆలయ ప్రధాన అర్చకులు చిరంజీవ స్వామి, ఉప ప్రధాన అర్చకులు రామచంద్ర ప్రసాద్, అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కుల సంఘాల భవనాల పెండింగ్

### పనులు పూర్తి చేయాలి:

### మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి

**కరీంనగర్** కుల సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో 9 బీసీ చైర్మన్ సింగిరాల వెంకటస్వామి అధ్యక్షతన బీసీ కుల సంఘాల నాయకులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆయన స్వగృహంలో కలిసి కుల సంఘాల భవనాల మిగిలిన పనులు పూర్తి చేయాలని, కుల సంఘాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందిస్తూ, సమస్యలను తానే స్వయంగా ఫాలోఅప్ చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జంపాల నరసయ్య, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు మోసం అంజయ్య, కురుమ సంఘం అధ్యక్షుడు కడారి ఐలయ్య, జంగమ సంఘం అధ్యక్షుడు కిన్నెర సురేష్, జక్కం పుల్లయ్య, పెద్దపల్లి సత్యనారాయణ తదితర బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బిజినెస్

## జియో ఐపీవోకు చరిత్రలోనే రికార్డు స్థాయి స్పందన.. యాంకర్ బుక్‌లో రూ.2.5 లక్షల కోట్ల బిడ్లు!




భారత స్టాక్ మార్కెట్ చరిత్రలోనే సరికొత్త రికార్డు! రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ (జేపీఎల్) పబ్లిక్ ఇష్యూకు అంతర్జాతీయ, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి భారీ స్పందన లభించింది. ఐపీఓకు ముందు నిర్వహించిన యాంకర్ బుక్‌లో సుమారు రూ.2.5 లక్షల కోట్ల విలువైన బిడ్లు వచ్చినట్లు పలు నివేదికలు వెల్లడించాయి. భారత క్యాపిటల్ మార్కెట్ చరిత్రలో ఒక ఐపీవో యాంకర్ బుక్‌కు ఈ స్థాయిలో డిమాండ్ రావడం ఇదే తొలిసారని సంబంధిత వర్గాలు తెలిపాయి. మొత్తం రూ.30,213 కోట్ల సమీకరణ లక్ష్యంలో భాగంగా యాంకర్ బుక్ ద్వారా రూ.8,110 కోట్ల విలువైన షేర్లను కేటాయించేందుకు ఉంచగా.. వాటి కోసం వచ్చిన బిడ్లు అందుబాటులో ఉన్న మొత్తానికి 30 రెట్లకుపైగా ఉన్నట్లు సమాచారం. ఈ స్పందన జియో వ్యాపార వృద్ధిపై సంస్థాగత పెట్టుబడిదారులకు ఉన్న అంచనాలను ప్రతిబింబిస్తోందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. జియో యాంకర్ బుక్‌లో ప్రపంచంలోని ప్రముఖ పెట్టుబడి సంస్థలు పాల్గొన్నట్లు సమాచారం. బ్లాక్‌రాక్, క్యాపిటల్ గ్రూప్, ఫిడెలిటీ ఇన్వెస్ట్‌మెంట్స్, టీ. రో ప్రైస్, ష్రోడర్స్, జేపీ మోర్గాన్ అసెట్ మేనేజ్‌మెంట్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, ఇన్వెస్కో, జానస్ హెండర్సన్ వంటి సంస్థలు బిడ్లు దాఖలు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. సావరిన్ వెల్త్ ఫండ్లలో సింగపూర్‌కు చెందిన జీఐసీ, అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ (ఏడీఐఏ), ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ (క్యూఐఏ), నార్వేకు చెందిన నార్జెస్ బ్యాంక్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కూడా ఆసక్తి చూపినట్లు సమాచారం. విదేశీ లాంగ్-ఓన్లీ ఫండ్లు, సావరిన్ వెల్త్ ఫండ్లు, పెన్షన్ ఫండ్ల నుంచి వచ్చిన బిడ్లే మొత్తం డిమాండ్‌లో అధిక భాగాన్ని ఆక్రమించినట

దేశీయ మ్యూచువల్ ఫండ్ల పోటీ

భారత్‌లోని టాప్-10 మ్యూచువల్ ఫండ్లలో దాదాపు అన్నీ జియో యాంకర్ బుక్‌లో పాల్గొన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్, హెచ్‌డీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్, ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ మ్యూచువల్ ఫండ్, నిప్పాన్ ఇండియా మ్యూచువల్ ఫండ్, కోటక్ మ్యూచువల్ ఫండ్ వంటి సంస్థలు బిడ్లు దాఖలు చేసినట్లు సమాచారం. బీమా, పెన్షన్ రంగాల నుంచి ఎల్ఐసీ, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎస్‌బీఐ లైఫ్, ఎస్‌బీఐ పెన్షన్ ఫండ్స్, హెచ్‌డీఎఫ్‌సీ పెన్షన్, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ సంస్థలు కూడా పాల్గొన్నట్లు నివేదికలు వెల్లడించాయి.

యాంకర్ బుక్‌లో భారీ డిమాండ్ నేపథ్యంలో జియో యాజమాన్యం, ఐపీవో నిర్వహిస్తున్న బ్యాంకర్లపై షేర్ల కేటాయింపుల విషయంలో ఒత్తిడి పెరిగినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. పెద్ద విదేశీ లాంగ్-ఓన్లీ ఫండ్లు, సావరిన్ వెల్త్ ఫండ్లు, దేశీయ మ్యూచువల్ ఫండ్లలో కొన్ని ఒక్కొక్కటి 750 మిలియన్ డాలర్ల నుంచి 1 బిలియన్ డాలర్ల వరకు బిడ్లు దాఖలు చేసినట్లు సమాచారం. ప్రముఖ సంస్థలకు ఒక్కొక్కటికి సుమారు రూ.400 కోట్ల నుంచి రూ.450 కోట్ల విలువైన షేర్లు లభించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపినట్లు నివేదిక పేర్కొంది. మరోవైపు, చిన్న మొత్తాల్లో పాల్గొనే అనేక ఫండ్లకు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్ల విలువైన షేర్లు కేటాయించే అవకాశం ఉందని సమాచారం. యాంకర్ బుక్‌కు సంబంధించిన అధికారిక వివరాలను తర్వాత వెల్లడించనున్నట్లు నివేదికలు పేర్కొన్నాయి.

**అక్టోబర్ 21న ప్రారంభం కానున్న ఐపీవో**

జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీవో అక్టోబర్ 21న ప్రారంభం కానుంది. అక్టోబర్ 23న ముగుస్తుంది. మొత్తం రూ.30,213 కోట్లు సమీకరించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.1,065 నుంచి రూ.1,119గా నిర్ణయించారు. జియోకు ఉన్న భారీ వినియోగదారుల సంఖ్య, టెలికాం రంగంలో ఆధిపత్యం, 4జీ నుంచి 5జీ సేవలకు మార్పు, బ్రాడ్‌బ్యాండ్, ఎంటర్‌ప్రైజ్, ఏఐ, డిజిటల్ సేవల్లో వృద్ధి అవకాశాలు పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్న అంశాలుగా విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# బేసిక్ పేనా.. అలవెన్సులా.. ఏది పెరిగితే ఆర్థిక భద్రత ఎక్కువ..?

ఎనిమిదో వేతన సంఘం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాల పెంపు అంశంపై చర్చకు తెరతీసింది. సవరించిన వేతన స్కేళ్లు అలవెన్సుల పై స్పష్టత కోసం చాలామంది ఎదురుచూస్తున్నారు. 2025 నవంబర్‌లో ఏర్పాటు చేసిన ఈ ఎనిమిదో వేతన కమిషన్‌కు.. వేతన సవరణలకు సంబంధించిన సిఫార్సులను సమర్పించడానికి 18 నెలల గడువు ఇచ్చారు. ఈ కమిషన్ ద్రవ్యోల్బణం, ఆర్థిక పరిస్థితులు, ఉద్యోగుల ఆర్థిక అవసరాలు వంటి అంశాలను పరిశీలించి, ఉద్యోగులు పెన్షనర్ల వేతన సవరణ స్కేలును కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాల్సి ఉంది. విస్తృతంగా జరిగిన సంప్రదింపుల మధ్య ఉద్యోగుల ప్రతినిధి సంఘాలు మెరుగైన వేతనం, ఎక్కువ అలవెన్సులు, అధిక ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ కోసం డిమాండ్లు లేవనెత్తాయి. ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ అనేది కొత్త వేతన సంఘం కింద సవరించిన మూల వేతనాలను లెక్కించడానికి ఉపయోగించే ఒక సాధనం.

ఉదాహరణకు 2.0 ఫ్యాక్టర్ రూ.18,000 మూల వేతనాన్ని రూ.36,000కు పెంచుతుంది. 8వ వేతన సంఘం ముందు ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్లపై డిమాండ్లు 3.2 నుంచి 4 వరకు, కొన్ని సందర్భాల్లో అంతకంటే ఎక్కువగా ఉన్నాయి.




**హై ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ అంటే..**

ఒక ఉద్యోగి ప్రస్తుతం రూ.18,000 బేసిక్ పే పొందుతున్నారని అనుకుందాం. ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ 3 గా తీసుకుందాం. అప్పుడు సవరించిన బేసిక్ పే రూ.18,000 ఐ3 = రూ.54,000. అంటే బేసిక్ పేలో పెరుగుదల రూ.36,000 అవుతుంది.

అదేవిధంగా బేసిక్ పే రూ.44,500 సందర్భంలో ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ 3 అనుకుంటే సవరించిన బేసిక్ పే రూ.44,500ఐ3 = రూ.1,33,500. అంటే బేసిక్ పేలో పెరుగుదల: రూ.1,33,500 – రూ.44,500 = రూ.89,000 అన్నమాట.

ఈ విషయం తెలియని ఉద్యోగి దృష్టిలో ప్రాథమిక వేతనం అనేది ఒక భాగం మాత్రమే. కానీ ఈ బేసిక్ పేతోపాటు కరువు భత్యం ఇంటి అద్దె భత్యం రవాణా భత్యం వంటి ఇతర అంశాలు కూడా ఉంటాయి. ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ కేవలం ప్రాథమిక వేతనానికి మాత్రమే వర్తిస్తుంది. అయితే ఇది మొత్తం వేతనంలో దాదాపు సగం వాటాను కలిగి ఉంటుంది.

ఇక అధిక బేసిక్ పే కావాలా.. ఎక్కువ అలవెన్సులు కావాలా..? అనే విషయానికి వస్తే.. 8వ వేతన సంఘం సిఫార్సుల మేరకు.. చాలామంది ఉద్యోగులు అధిక అలవెన్సులు కోరుతున్నారు. ఎక్కువ అలవెన్సులు ఉండటంవల్ల ఇంధన ధరల పెరుగుదల, ఇంటి అద్దె వంటి రోజువారీ ఖర్చులను నిర్వహించడం ఉద్యోగులకు సులభతరం అవుతుంది. పాత పన్ను విధానాన్ని అనుసరించే ఉద్యోగులకు ఈ భత్యాలు పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని తగ్గించడం ద్వారా పన్ను భారాన్ని తగ్గించుకోవడానికి సాయపడతాయి.

దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వాన్ని కోరుకునే ఉద్యోగులు అధిక బేసిక్ కే వల్ల కలిగే ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలి. దీనికి ప్రధాన కారణం.. పెన్షన్ అనేది బేసిక్ పే తో ముడిపడి ఉండటమే. కాబట్టి అధిక బేసిక్ పే పదవీ విరమణ తర్వాత మెరుగైన ఆర్థిక భద్రతను కల్పిస్తుంది. పీఎఫ్, ఎన్‌పీఎస్ వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు కూడా ప్రాథమిక వేతనం ఆధారంగానే లెక్కించబడతాయి. ప్రాథమిక వేతనం ఎక్కువగా ఉంటే ఈ పథకాలలో జమయ్యే మొత్తం కూడా పెరుగుతుంది. అది దీర్ఘకాలిక భద్రతను చేకూరుస్తుంది.

ఉదాహరణకు

రూ.18,000 బేసిక్ పేపై 12% చొప్పున పీఎఫ్‌కు జమచేస్తూ ఏటా 5% వేతన పెంపును పరిగణనలోకి తీసుకుంటే 30 ఏళ్ల తర్వాత ఒక ఉద్యోగి వద్ద రూ.82.6 లక్షల నిధి సమకూరుతుంది. ఒకవేళ బేసిక్ పే రూ.25,000 అయితే 8.25% (ప్రస్తుత) రాబడి రేటుతో 30 ఏళ్ల తర్వాత ఆ ఉద్యోగి వద్ద రూ.1.21 కోట్ల నిధి సమకూరుతుంది. అంటే అధిక అలవెన్సులు తక్షణ ఆర్థిక ఉపశమనాన్ని కలిగిస్తాయి. అధిక బేసిక్ పే దీర్ఘకాలిక పదవీ విరమణ ప్రయోజనాలను మెరుగుపరుస్తుంది. కాబట్టి ఉద్యోగులు తమ వేతన నిర్మాణంలోని ఈ అంశాలను, పన్ను ప్రభావాలను, పెన్షన్ నిబంధనలను పోల్చి చూసుకోవడం ద్వారా ఏది తమకు ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందో అంచనా వేసుకోవచ్చు.

## భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు.. ఇన్వెస్టర్స్ సంపద రూ.4 లక్షల కోట్లు ఆవిరి..!

లదేశీయ స్టాక్ మార్కెట్‌లు ఇవాళ (సోమవారం) భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. గత వారం స్టాక్ మార్కెట్ ర్యాలీ పెట్టుబడిదారుల కు కొంత ఉత్సాహాన్ని ఇచ్చినప్పటికీ.. ఆ సంతోషం ఎక్కువ కాలం నిలువలేదు. సోమవారం బ్యాంకింగ్ స్టాక్‌ల లో భారీ పతనం కనిపిస్తోంది. పెరుగుతున్న ముడి చమురు ధరలు పెట్టుబడిదారుల సెంటిమెంట్‌పై ప్రభావం చూపాయి. దాంతో దలాల్ స్ట్రీట్‌లో అమ్మకాల ఒత్తిడి పెరిగింది. నేటి ట్రేడింగ్‌లో మధ్యాహ్నం 2:30 గంటల సమయానికి బీఎస్‌ఈ సెన్సెక్స్ 1,000 పాయింట్లు పడిపోగా ఎన్ఎస్ఈ నిఫ్టీ 295 పాయింట్లు క్షీణించింది. ఈ రెండు ప్రధాన సూచీల్లో తమ గత రెండు సెషన్ల లాభాల పరంపరకు బ్రేక్ పడింది. అయితే ఈ నష్టాలు లార్జ్-క్యాప్ స్టాక్‌లకే పరిమితం కాలేదు. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీలు కూడా నష్టాలు మూటగట్టుకున్నాయి. బీఎస్‌ఈ సెన్సెక్స్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాప్ శుక్రవారం ముగింపు నాటి రూ.4,72,62,167 కోట్ల నుంచి సోమవారం మధ్యాహ్నం 2:30 గంటల సమయానికి రూ.4,68,17,995 కోట్లకు పడిపోయింది. దాంతో పెట్టుబడిదారులు సుమారు రూ.4 లక్షల కోట్లు నష్టపోయారు. ఈ భారీ అమ్మకాలకు అనేక కారణాలున్నాయి. ప్రముఖ ప్రైవేట్ బ్యాంకుల సూచీల నష్టాలు, విదేశీ పెట్టుబడిదారుల నిరంతర నిధుల తరలింపు, పెరిగిన ముడి చమురు ధరలు పెట్టుబడిదారులను ఆందోళనకు గురిచేశాయి. దాంతో అమ్మకాల ఒత్తిడి పెరిగి సూచీలు నష్టపోయాయి.

# రంజీల్లో పరుగుల సునామీ.. 400 కొట్టి చరిత్ర సృష్టించిన సుతార్

భారత ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఓ అరుదైన ఘనత నమోదైంది. మిజోరం బ్యాటర్ చిన్మయ్ సుతార్ క్వాడ్రపుల్ సెంచరీ (400 పరుగులు) సాధించి చరిత్ర సృష్టించాడు. సోమవారం నాగాలాండ్‌తో జరిగిన రంజీ ట్రోఫీ ప్లేట్ గ్రూప్ మ్యాచ్‌లో ఈ యువ ఆటగాడు అజేయంగా 400 పరుగులు చేసి ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 400 పరుగుల మైలురాయిని అందుకున్న రెండో భారత బ్యాటర్‌గా చిన్మయ్ నిలిచాడు.

సోవిమాలోని నాగాలాండ్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో చిన్మయ్ సుతార్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. తన కెరీర్‌లో కేవలం రెండో ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ఆడుతున్న అతను, ఈ అద్భుత ఇన్నింగ్స్‌తో రంజీ ట్రోఫీ చరిత్రలోనే రెండో అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదు చేశాడు. గతంలో పృథ్వీ షా చేసిన 379 పరుగుల రికార్డును సుతార్ అధిగమించాడు. ఈ జాబితాలో 1948-49 సీజన్‌లో మహారాష్ట్ర తరఫున నింబాల్కర్ చేసిన 443ఠి పరుగుల స్కోరు మాత్రమే చిన్మయ్ కంటే ముందుంది.

టీ విరామ సమయానికి 392 పరుగులతో క్రీజులో ఉన్న సుతార్, ఆ తర్వాత 155వ ఓవర్‌లో 400 పరుగుల మార్కును అందుకున్నాడు. మొత్తం 517 బంతులు ఎదుర్కొని 46 ఫోర్లు, 7 సిక్సర్లతో ఈ భారీ స్కోరు సాధించాడు. సుతార్ 400 పరుగులు పూర్తి చేయగానే మిజోరం 581/9 పరుగుల వద్ద తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది.

ఈ మ్యాచ్‌లో ఓ దశలో మిజోరం 391 పరుగులకే 9 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ సమయంలో పదో నంబర్ బ్యాటర్ లాల్రెమ్రువియా చక్కువాక్‌తో కలిసి చిన్మయ్ సుతార్ అద్భుత పోరాటం చేశాడు. వీరిద్దరూ ఆఖరి వికెట్‌కు అజేయంగా 190 పరుగులు జోడించి జట్టును పటిష్ఠ స్థితికి చేర్చారు. రంజీ చరిత్రలో పదో వికెట్‌కు ఇది మూడో అత్యధిక భాగస్వామ్యం కావడం విశేషం. ఈ ఇన్నింగ్స్‌తో బ్రియన్ లారా (501 నాటౌట్), హనీఫ్ మహ్మద్ (499) డాన్ బ్రాడ్‌మన్ (452) వంటి దిగ్గజాల సరసన చిన్మయ్ సుతార్ చేరాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 400కు పైగా పరుగులు చేసిన పదో బ్యాటర్‌గా అతను నిలిచాడు. ముంబైకి చెందిన సుతార్, గతంలో ముంబై తరఫున విజయ్ హజారే ట్రోఫీలో ప్రాతినిధ్యం వహించాడు. ఈ సీజన్‌లో మిజోరం తరఫున ఆడేందుకు ముంబై క్రికెట్ అసోసియేషన్ (వీజూ) నుంచి నిరభ్యంతర పత్రం (చీూజ) పొందాడు. తన తొలి మ్యాచ్‌లోనే 35, 99 (రనౌట్) పరుగులతో సత్తా చాటాడు.




## తెలంగాణ రన్నరప్

హైదరాబాద్, ఆట ప్రతినిధి : బ్యాండీ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్స్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన 8వ జాతీయ బ్యాండీ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ జట్టు రన్నరప్ సాధించింది. సాకర్, ఐస్ స్కేటింగ్ విభాగాల్లో నిర్వహించే పలు పోటీలో తెలంగాణ యువ జట్టు 3 స్వర్ణాలు, ఒక రజతం సాధించి 18 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. 19 పాయింట్లతో హర్యానా (3 స్వర్ణాలు, 1 రజతం, 1 కాంస్యం) అగ్రస్థానాన్ని దక్కించుకుంది.




# స్పోర్ట్స్

## బీసీసీఐ కీలక నిర్ణయం.. పురుషుల జట్టు చీఫ్ సెలెక్టర్‌గా ప్రజ్ఞాన్ ఓజా



భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పురుషుల జట్టు సెలక్షన్ కమిటీలో కీలక మార్పులు చేసింది. చీఫ్ సెలెక్టర్‌గా ప్రజ్ఞాన్ ఓజాను నియమించగా, మాజీ క్రికెటర్ రమేశ్ పొవార్‌కు కమిటీలో చోటు కల్పించింది. అజిత్ అగార్కర్ ఈ పదవి నుంచి తప్పుకొన్న నేపథ్యంలో సెలక్షన్ కమిటీ కొత్త కూర్పును బీసీసీఐ ప్రకటించింది. బీసీసీఐ సోమవారం విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం.. క్రికెట్ అడ్వైజరీ కమిటీ (సీఏసీ) రమేశ్ పొవార్ నియామకాన్ని ఏకగ్రీవంగా సిఫారసు చేసింది. అశోక్ మల్హోత్రా, జతిన్ పరాంజపేలతో కూడిన సీఏసీ.. దరఖాస్తులను పరిశీలించి, బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది. టెస్టు మ్యాచ్‌ల్లో ఆడిన మ్యాచ్‌ల సంఖ్య ఆధారంగా సీనియారిటీని పరిగణనలోకి తీసుకుని ప్రజ్ఞాన్ ఓజా సెలక్షన్ కమిటీకి అధ్యక్షత వహించనున్నాడు. ఐదుగురు సభ్యులతో కూడిన ఈ కమిటీలో శివ్ సుందర్ దాస్, ఆర్పీ సింగ్, అజయ్ రాత్రాతో పాటు రమేశ్ పొవార్ సభ్యులుగా కొనసాగనున్నారు. రమేశ్ పొవార్ భారత జట్టు తరఫున రెండు టెస్టులు, 31 వన్డేలు ఆడాడు. ఆటగాడిగా కెరీర్ ముగిసిన తర్వాత కోచ్‌గా సేవలందించాడు. భారత మహిళల జట్టుకు ప్రధాన కోచ్‌గా పనిచేయడంతో పాటు ముంబై, గుజరాత్ జట్లకు కోచింగ్ బాధ్యతలు నిర్వహించాడు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో బౌలింగ్ కోచ్‌గానూ పనిచేశాడు. పొవార్ కోచ్‌గా ఉన్న సమయంలో భారత మహిళల జట్టు ఆసియా కప్ టైటిల్ గెలుచుకోవడంతో పాటు కామన్వెల్త్ క్రీడల్లో రజత పతకం సాధించింది. మరోవైపు, చీఫ్ సెలెక్టర్‌గా పనిచేసిన అజిత్ అగార్కర్ సేవలను బీసీసీఐ ప్రశంసించింది. 2023 జులైలో బాధ్యతలు చేపట్టిన అగార్కర్ పదవీకాలంలో భారత జట్టు మూడు ఐసీసీ ట్రోఫీలు, రెండు ఆసియా కప్ టైటిళ్లు గెలిచిందని తెలిపింది. ఆసియా క్రీడల్లో వరుసగా రెండు స్వర్ణ పతకాలు సాధించిన విజయాల్లోనూ ఆయన పదవీకాలం కీలకంగా నిలిచింది.

**పురుషుల జట్టు సెలక్షన్ కమిటీ సభ్యులు:**

**ప్రజ్ఞాన్ ఓజా – ఛైర్‌పర్సన్**

**శివ్ సుందర్ దాస్ – సభ్యుడు**

**ఆర్పీ సింగ్ – సభ్యుడు**

**అజయ్ రాత్రా – సభ్యుడు**

**రమేశ్ పొవార్ – సభ్యుడు**



# మాలా వచ్చా చూడు.. చాలా తెచ్చా పాలు..!

అగ్ర కథానాయకుడు వెంకటేశ్ హీరోగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో 'ఆదర్శకుటుంబం --ూఖ 47'.. అనే ప్రకటన వచ్చిన నాటినుంచీ సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు మొదలయ్యాయి. అత్యంత వినోదాత్మకంగా, కుటుంబ అనుబంధాలు, భావోద్వేగాలతో కూడిన కథాంశంతో త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ(చినబాబు) నిర్మిస్తున్నారు. మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా సోమవారం ఈ సినిమా నుంచి రెండో పాటను మేకర్స్ విడుదల చేశారు. 'మాలా వచ్చా చూడు.. చాలా తెచ్చా పాలు.. నలగాలీ పూలూ ఒళ్లు.. అరవాలీ మంచం కోళ్లు' అంటూ సాగే ఈ రొమాంటిక్ మాస్ గీతాన్ని వెంకటేశ్, నివేదా పేతురాజ్‌లపై చిత్రీకరించారు. ఈ పాటలో వెంకీ, నివేదాల స్క్రీన్ ప్రెజన్స్, కెమిస్ట్రీ, ఉత్సాహభరితమైన వారి అభినయం పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రామజోగయ్యశాస్త్రి రాసిన ఈ పాటను తమన్ స్వరపరచగా, ధనుంజయ్ సీపాన, రణినారెడ్డి ఆలపించారు. భాను మాస్టర్ నృత్య రీతుల్ని సమకూర్చారు. త్వరలోనే ట్రైలర్ విడుదల కానున్నది. శ్రీనిధిశెట్టి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రవి కె.చంద్రన్.




# నాని బ్లడీ రోమియో షూటింగ్ షురూ..

## ఇంతకీ లొకేషన్ ఎక్కడో తెలుసా..?

రీసెంట్‌గా శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో ప్యారడైజ్ మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు నాని. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. అక్టోబర్ 22న నెట్‌ఫ్లిక్స్‌లో కూడా సందడి చేయబోతుంది. కాగా ఇక తన నెక్ట్స్ మూవీ బ్లడీ రోమియో (దీశ్రీశీసీంఎ =శీఎవశీ)పై ఫోకస్ షిఫ్ట్ చేశాడు నాని. అభిమానులు, మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న షూటింగ్ టైం రానే వచ్చింది. ఫిలింనగర్ సర్కిల్ సమాచారం ప్రకారం దేశరాజధాని నగరం ఢిల్లీలో బ్లడీ రోమియో షూటింగ్ మొదలైంది. ఢిల్లీలో వారంపాటు ఈ తొలి షెడ్యూల్ కొనసాగనుందట. ఢిల్లీ షూటింగ్ తర్వాత నాని టీం నెక్ట్స్ షెడ్యూల్ కోసం హైదరాబాద్‌కు పయనం కానుందని ఇన్‌సైడ్ టాక్. ఇదిలా ఉంటే ఇంతకీ నానితో రొమాన్స్ చేయబోయే భామ ఎవరనేది ఇంకా సస్పెన్స్‌లోనె పెట్టేశారు మేకర్స్.. నిహారికా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రవీణ్ లక్కరాజు సంగీతం అందిస్తున్నాడు. మేకర్స్ ఈ మూవీని 2027 వేసవి కానుకగా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. నాని ఈ సారి సూపర్ స్టైలిష్‌గా కనిపించబోతున్నట్టు బ్లడీ రోమియో టీం ఇటీవలే రిలీజ్ చేసిన వీడియో ద్వారా క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. నాని ఇందులో గ్యాంగ్‌స్టర్ నుంచి చెఫ్‌గా మారిన వ్యక్తిగా కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. స్టైలిష్ హెయిర్ అండ్ బ్లాక్ గూగుల్స్ లో మేకోవర్ అయిన నాని లుక్‌తోపాటు సుజీత్ టీం ఫుడ్ ట్రక్‌పై.. దీశ్రీశీసీంఎ =శీఎవశీ.. ఎష్ట్రవ ఖఙఎష్ట్రవఅ ాజూవఅ ాశీశీఅ అని రాసిన వీడియోను షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది.

# 'జైలర్ 2' బాక్సాఫీస్ సునామీ.. మూడు రోజుల్లోనే రూ.317 కోట్లకు పైగా వసూళ్లు!




సూపర్‌స్టార్ రజనీకాంత్ మరోసారి బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జైలర్ 2' థియేటర్లలో భారీ వసూళ్లతో దూసుకెళ్తోంది. సన్ పిక్చర్స్ నిర్మించిన ఈ చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుంటూ బాక్సాఫీస్ వద్ద రికార్డుల దిశగా సాగుతోంది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, కేవలం మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.317.15 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది. ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'జైలర్ 2' తొలి వారాంతంలోనే భారీ వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ లెక్కలు చెబుతున్నాయి. ముఖ్యంగా తమిళనాడులో రజనీకాంత్‌కు ఉన్న క్రేజ్ ఈ సినిమాకు పెద్ద బలంగా మారింది. తెలుగు రాష్ట్రాల్లోనూ సినిమాకు మంచి స్పందన లభిస్తుండటంతో పలు ప్రాంతాల్లో థియేటర్లు ప్రేక్షకులతో సందడిగా కనిపిస్తున్నాయి. అందుబాటులో ఉన్న వసూళ్ల అంచనాల ప్రకారం, మూడు రోజుల్లో భారతదేశంలో రూ.169.65 కోట్ల గ్రాస్, రూ.144.60 కోట్ల నెట్ వసూళ్లు నమోదయ్యాయి. విదేశీ మార్కెట్లలోనూ సినిమా మంచి ప్రదర్శన కనబరుస్తుండటంతో ప్రపంచవ్యాప్త వసూళ్లు రూ.317.15 కోట్లకు చేరినట్లు సమాచారం. శనివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా 14,604 షోల ద్వారా 'జైలర్ 2' రూ.47.8 కోట్ల నెట్ వసూళ్లు సాధించినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ప్రాంతాలవారీగా వసూళ్ల వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడు 7,802 షోల ద్వారా రూ.34.6 కోట్ల నెట్ వసూళ్లు, తెలుగు రాష్ట్రాలు 2,100 షోల ద్వారా రూ.8.50 కోట్ల నెట్ వసూళ్లు, ఉత్తర భారతదేశంలో 4,554 షోల ద్వారా రూ.4.25 కోట్ల నెట్ వసూళ్లు, కర్ణాటకలో కన్నడ వెర్షన్ ద్వారా 148 షోలతో రూ.45 లక్షల నెట్ వసూళ్లు సాధించినట్టు తెలుస్తుంది. ఈ లెక్కలను బట్టి తమిళనాడులో సినిమా ప్రభావం ఎంత బలంగా ఉందో అర్థమవుతోంది. తెలుగు రాష్ట్రాల్లోనూ గణనీయమైన వసూళ్లు నమోదవడం చిత్ర బృందానికి ఊరటనిచ్చే అంశం. భారతదేశంతో పాటు విదేశీ మార్కెట్లలోనూ 'జైలర్ 2' మంచి వసూళ్లు సాధిస్తున్నట్లు సమాచారం. అమెరికా, బ్రిటన్, గల్ఫ్ దేశాలు, ఆస్ట్రేలియా, మలేషియా వంటి ప్రాంతాల్లో సినిమాకు ఆదరణ లభిస్తోంది. మూడో రోజు ఒక్కరోజే విదేశాల్లో రూ.47.5 కోట్ల గ్రాస్ వసూళ్లు వచ్చినట్లు ట్రేడ్ నివేదికలు పేర్కొంటున్నాయి. దీంతో ఇప్పటివరకు ఓవర్సీస్ మార్కెట్‌లో మొత్తం గ్రాస్ వసూళ్లు రూ.147.50 కోట్లకు చేరినట్లు అంచనా. భారతదేశంలో రూ.169.65 కోట్ల గ్రాస్ వసూళ్లు కలిపితే ప్రపంచవ్యాప్తంగా మొత్తం రూ.317.15 కోట్ల గ్రాస్ నమోదైనట్లు సమాచారం.

# రాపో ప్రపంచంలోకి రితేశ్ దేశ్‌ముఖ్

హీరో రామ్ పోతినేని స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న చిత్రం '=ుూా 23'(వర్కింగ్ టైటిల్). దర్శకునిగా రామ్ డెబ్యూ సినిమా కావడంతో దాదాపు వందకోట్ల నిర్మాణ వ్యయంతో నిర్మాత కృష్ణ పోతినేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరుపుకుంటున్నది. ఇదిలావుంటే.. ఇందులోని ఓ కీలక పాత్రను బాలీవుడ్ నటుడు రితేశ్ దేశ్‌ముఖ్ పోషిస్తున్నారు. రీసెంట్‌గా ఈ సినిమా షూటింగ్‌లో కూడా ఆయన పాల్గొన్నట్టు చిత్రబృందం సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలియజేసింది. ఏక్ విలన్, రైడ్ 2, రాజా శివాజీ చిత్రాలతో అద్భుతమైన నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న రితేష్ దేశ్‌ముఖ్ తమ సినిమాలో భాగం కావడం పట్ల చిత్రబృందం ఆనందం వెలిబుచ్చింది. ఈ సందర్భంగా షూటింగ్ లొకేషన్‌లో తీసిన ఓ వీడియోను కూడా విడుదల చేశారు. సినిమా కోసం నిర్మించిన భారీ సెట్‌నీ, రితేశ్ దేశ్‌ముఖ్ సెట్‌లోకి అడుగుపెడుతున్న దృశ్యాలను ఈ వీడియో పొందుపరిచారు. ఈ సినిమా ఓ సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరిస్తుందని, రితేష్ పాత్ర విభిన్నంగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: తిరునవ్వుక్కరసు, సంగీతం: సామ్ సీఎస్.



Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713